VISALAANDHRA Phone 6376

ఉదయం

Regd No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 16, సంచిక 225] విజయవాడ 7—11—1966 సోమవారం [6 పేజీలు 10 పై.

702434

విశాలాంధ్ర

చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు. 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

నిరవధిక సమ్మెకు ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థుల నిర్ణయం

విశాఖపట్నం, నవంబరు 5

విశాఖలో అయిదవ ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పాలనే ఆంధ్ర ప్రజల అభీష్టం నెరవేరే వరకు, సమ్మెను కొనసాగించాలని ఆంధ్ర విశ్వ విద్యాలయ విద్యార్థిసంఘ కార్యవర్గం నేడిక్కడ తీర్మానించింది.

కమ్యూనిస్టు శాసనసభ్యుల రాజీనామా

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో కేంద్రప్రభుత్వ ద్రోహానికి నిరసనగా

లోక్‌సభలోని కమ్యూనిస్టు సభ్యులు సైతం రాజీనామా పత్రాలు పంపాలని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గం ఆదేశం

విజయవాడ, నవంబరు 6

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో ఆంధ్ర ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసిచేసిన ద్రోహానికి అసమ్మతిగా కమ్యూనిస్టు పార్టీ శాసన సభ్యులు లోక్ సభ సభ్యులు వెంటనే రాజీనామాలు పంపాలని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి వర్గం ఈ రోజు శాసన సభ కమ్యూనిస్టు పార్టీ సభ్యులకు లోక్ సభలోని ఆంధ్ర కమ్యూనిస్టు సభ్యులకు ఆదేశాలు పంపించింది. ఇటువంటి ప్రకటననే మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గం చేసింది.

స్పీకర్ పేర వ్రాసిన రాజీనామా పత్రాలను శాసనసభ పార్టీ సభ్యులు, లోక్‌సభసభ్యులు విజయవాడ పార్టీ కార్యాలయానికి పంపాలని కార్యదర్శివర్గం సూచించింది.

కార్యదర్శివర్గం తరపున శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ యీ పత్రికా ప్రకటన చేశారు.

శాసనసభ ప్రతిపక్ష ఉపనాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ, గుంటూరుకు చెందిన శ్రీ కనపర్తినాగయ్య, పత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వంగులూరి కోదేశ్వరరావుల రాజీనామా లేఖలు తమకి అందాయని రాష్ట్రపార్టీ ప్రతినిధి ప్రకటించారు.

శ్రీ తమ్మారెడ్డి ప్రకటనలో యింకా ఇలా వుంది:

"విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని తిరస్కరించటం ద్వారా ఆంధ్ర జాతికి కేంద్ర ప్రభుత్వం మహాద్రోహం చేసింది. యింతద్రోహం జరిగిన తర్వాతకూడా కేంద్రంలోని ఆంధ్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులూ, తమపదవులు పట్టుకు వేలాడుతున్నారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకంటే, తమ వ్యక్తిగత పదవులు, ముఖ్యప్రయోజనాలు మిన్న అని కాంగ్రెస్ పాలకులు భావిస్తున్నారు.

యీ పరిస్థితిలో ఆంధ్రజాతికి కేంద్రం చేసిన నష్టాలను స్వీకరించటం రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలన్నింటి ప్రధాన కర్తవ్యం.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కేంద్రం నిరాకరించినందుకు, తమ న్యాయమైన డిమాండ్ సాధనకు ఆందోళన చేస్తున్న రాష్ట్ర ప్రజలపై తుపాకులు పేల్చి, లాఠీలు ప్రయోగించి, ఘోర దమనకాండకు పాల్పడ్డ ప్రభుత్వ వైఖరికి అసమ్మతిగా ప్రతిపక్ష పార్టీలకు చెందిన శాసనసభ్యులు రాజీనామా చేయాలని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యదర్శివర్గం భావించింది."

శాసనసభా కమ్యూనిస్టుపార్టీ సభ్యులు, ఆంధ్రకు చెందిన కమ్యూనిస్టుపార్టీ లోక్‌సభ సభ్యులు రాజీనామా చేయాలని కార్యదర్శివర్గం ఆదేశిస్తున్నది.

శాసన సభ లోక్ సభ స్పీకర్లు పేర వ్రాసిన రాజీనామా లేఖలను సభ్యులు విజయవాడ అడ్రస్‌కు పంపాలని కోరుతున్నాను."

మార్క్సిస్టుపార్టీ పిలుపు

విజయవాడ, నవంబరు 6

విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించ దానికి కేంద్రం నిరాకరించినందుకు, నిండు ప్రాణాల్ని తుపాకీ కాల్పులద్వారా ప్రభుత్వం బలికొంటున్నందుకు అసమ్మతిగా మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీకి చెందిన రాష్ట్ర శాసన సభ్యులు రాజీనామాపత్రాలు వారి పార్టీ కార్యదర్శికి పంపాలని రాష్ట్రపార్టీ కార్యదర్శి వర్గం నేడు పిలుపు యిచ్చింది.

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రశాఖ కార్యదర్శివర్గం తమ పార్టీ శాసనసభ్యులనుద్దేశించి చేసిన ఆ ప్రకటనలో యిలావుంది:

"రాష్ట్ర ప్రజలకు కేంద్ర ప్రభుత్వం తీరని హాని చేసింది. ప్రజా ఉద్యమాన్ని రక్తపు టేరులో ముంచెత్తటానికి రాష్ట్ర ప్రభుత్వం తయారయ్యింది. కాని కేంద్రానికి కిందన్ నిరసన తెల్పడానికి సిద్ధంకాలేదు. రాష్ట్రంలోని పలుప్రాంతాలకు సైన్యాన్ని తరలించింది, అత్యంత సభ్యయిన రాష్ట్ర ప్రజల కోర్కెను తీర్చడానికి ప్రయత్నించడానికి బదులు, ఆ కోర్కె సాధనకు సాగుతున్న ప్రజాఉద్యమాన్ని నెన్నుపోటు పొడవటానికి, ప్రజల్ని మోసగించడానికి వెనుకాడలేదు.

రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ అధికారంలో వున్నది కాంగ్రెస్ పార్టీయే. రాష్ట్ర ప్రజలకి జరిగిన అన్యాయానికి, ద్రోహానికి బాధ్యత కాంగ్రెస్‌దే. తమని ఎన్నుకున్న ప్రజల్ని కాంగ్రెస్ వంచించింది. తద్వారా ప్రజా ప్రతినిధులుగా వారు తమ హక్కును కోల్పోయారు. అందువల్ల లోక్ సభకు అసెంబ్లీకి ఎన్నికయిన కాంగ్రెస్ సభ్యులు రాజీనామా చేయాలని, డిమాండు చేస్తున్నాము. ఈ విషయమై రాష్ట్రప్రజలు గొంతెత్తితమ వివాదాన్ని వినిపిస్తారని ఆశిస్తున్నాం.

రాష్ట్రప్రజల్ని మోసగించింది కాంగ్రెస్ అయినా, రాష్ట్రప్రజలతోపాటు మోసం చేసిన ప్రభుత్వం పట్ల ప్రతిపక్ష పార్టీల శాసన సభ్యులు కూడా తమ తీవ్ర అసమ్మతిని వ్యక్తం చేయాల్సి వుంది. రాష్ట్రానికి ఉక్కు ఫ్యాక్టరీ యివ్వ నిరాకరించినందుకు, నిర్దాక్షిణ్యంగా నిండు ప్రాణాలను బలిగొన్నందుకు అసమ్మతిగా ప్రతిపక్ష పార్టీల శాసనసభ్యులంతా రాజీనామా చేస్తే బాగుంటుందని కార్యదర్శివర్గం భావించింది.

ఈ దృష్ట్యా, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ శాసనసభాపక్షానికి చెందిన సభ్యులు స్పీకర్ పేర రాజీనామా లేఖలు వ్రాసి, రాష్ట్ర పార్టీ కార్యదర్శికి పంపాల్సిందిగా కార్యదర్శివర్గం కోరుతున్నది. రిజిష్టర్ పోస్టుద్వారా వెంటనే ఈ పని జరగాలి. అలా పంపిలేనిపక్షంలో శాసనసభమార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ నాగిరెడ్డి ఆ లేఖలను స్పీకర్‌కు అందచేస్తారు.

ఈ ప్రకటనని సర్క్యులర్‌గా భావించి, ఆలస్యం లేకుండా పార్టీ శాసనసభ్యులు తమ రాజీనామా పత్రాలను, అవసరమయితే వ్యక్తిగతంగా నయినా పంపాలి.

గుంటూరులో ఏడ్గురు విద్యార్థులు అరెస్టు

గుంటూరు, నవంబరు 5

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సాధనకు సాగుతున్న ఆందోళనోద్యమం సందర్భంగా పోలీసులు గత రాత్రి ఐదుగురు అరెస్టులు సాగిస్తున్నారు.

ఇప్పటికి ఏడుగురు విద్యార్థులను అరెస్టు చేసినట్లు, అరెస్టయిన వారిలో హిందూ కళాశాల విద్యార్థులు శ్రీ సట్టారి, రామకృష్ణ, హిందూ హైస్కూలు హెడ్‌మాస్టర్ శ్రీ వంకాయలపాటి సాంబశివరావు వున్నట్లు తెలుస్తున్నది.

అయితే అరెస్టుల వార్తను ధృవీకరించటానికి, అరెస్టయిన విద్యార్థుల పేర్లను వెల్లడించటానికి పోలీసు అధికారులు నిరాకరిస్తున్నారు.

నవంబరు 9 న ప్రజా కార్యాచరణ కమిటీ సమావేశం

విజయవాడ, నవంబరు 6

ఆంధ్రప్రదేశ్ ప్రజాకార్యాచరణ కమిటీ సమావేశం నవంబరు 9 న విజయవాడలో జరుగుతుంది.

కమిటీ కన్వీనర్లు శ్రీయుతులు నండూరి ప్రసాదరావు, తుమ్మల చౌదరి, జైలులో వున్న శ్రీ యస్. రాజశేఖర రెడ్డి తరపున శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణగార్లు నేడీవిషయాన్ని ప్రకటించారు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సమస్యపై కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రకటన పరిశీలనకు భవిష్యత్ కార్యక్రమం గురించి యీ సమావేశంలో ప్రధానంగా చర్చ జరుగుతుందని తెలుస్తున్నది.

కమిటీ సభ్యులంతా తప్పక సమావేశానికి హాజరు కావాలని కన్వీనర్లు కోరారు.

12 వ రోజు మద్దుం దీక్ష కొనసాగింపు

హైదరాబాద్, నవంబరు 6

నియోగం దరను తగ్గించాలని పచివాలయం ముందు మద్దుం ప్రారంభించిన నిరాహారదీక్ష 12 వ రోజు నేడు కూడా కొనసాగింది.

విశాఖ ఫ్యాక్టరీలకు చెందిన కార్మికులు జట్టుగా మద్దుం దీక్షను బలపరుస్తూ నిరాహార దీక్ష ప్రారంభించారు.

పత్తి శేషయ్యకు కమ్యూనిస్టు నాయకులపరామర్శ

హైదరాబాద్, నవంబరు 6

విశాఖవద్ద ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలని 6 రోజులుగా రాష్ట్ర సచివాలయంముందు నిరాహారదీక్ష చేస్తున్న శ్రీ పత్తి శేషయ్యను ఈరోజు రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, శ్రీ జి. ఎల్లసంబారెడ్డి ప్రభృతులు కలుసుకొని పరామర్శించారు.

నిన్న మార్క్సిస్టు నాయకులు శ్రీ టి. నాగిరెడ్డి కలుసుకొని పరామర్శించారు.

"మంత్రివర్గం రాజీనామా చేయాలి"

వై. వి. కృష్ణారావు డిమాండ్

హైదరాబాద్, నవంబర్ 6

ఉక్కు ఫ్యాక్టరీ విషయమై మంత్రి టి యస్. సింగ్ లోక్ సభలో చేసిన ప్రకటన దురదృష్టకరమయినదీ, మోసంతో కూడినదీ నని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావు నేడొక ప్రకటనచేశారు

ఆయన ప్రకటనలో యిలా వుంది.

"విశాఖలోనే ఉక్కు ఫ్యాక్టరీని నిర్మిస్తామని మాజీ ప్రధాని శ్రీ శాస్త్రి యిచ్చిన హామీ అటుంచి, మంత్రివర్గ ఉపసంఘంగూడ విశాఖలోనే ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలని సూత్రప్రాయంగా నిర్ణయించిందని చెప్పటంద్వారా ఆంధ్రప్రజలకు అగౌరవపెట్టి కేంద్రం మోసంచేసింది. ఈ విషయాలను గురించి ఉక్కు మంత్రి ప్రస్తావించనయినా లేదు. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం తీరని ద్రోహం చేసింది గతంలో యిచ్చిన వాగ్దానాలను వమ్ము చేసింది.

ఇంత జరిగినా కూడా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గాంధీభవన్‌లో కూర్చొని తగవులాడుకోవటం, విచారకరం. ఇప్పటయినా కాంగ్రెస్ నాయకులు ప్రజల పోరాటంలో పాల్గొనటం మంచిది.

ఆంధ్ర మంత్రివర్గం, కేంద్రంలోని ఆంధ్ర మంత్రులు, ఆంధ్ర పార్లమెంటు సభ్యులు వెంటనే రాజీనామా చేయటం అవసరం.

పరిశ్రమ సమయంలో ఆంధ్ర ప్రజలంతా ఐక్యంగా నిలబడాలని కోరుతున్నాను"

నేల కొరిగిన అమరవీరులు

విజయవాడ, నవంబరు 5

విశాఖ ఉక్కుఫ్యాక్టరీసాధనకై రాష్ట్రంలో జరుగుతున్న మహోద్యమంలో ఇంతవరకు పోలీసు తుపాకి కాల్పులకు, లాఠీలకు బలియై, నేల కొరిగిన అమరవీరులను, జిల్లావారీగా ఇవి

విశాఖపట్నం	12
విజయవాడ	5
గుంటూరు	5
విజయనగరం	2
కాకినాడ	1
వలాస	1
వరంగల్	1
జగిత్యాల	1
రాజమండ్రి	1
నీలేశు	1
మొత్తం	30

వరంగల్లులో 700 మంది విద్యార్థుల సామూహిక నిరాహార దీక్ష

హైదరాబాద్, నవంబరు 5

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ విషయమై కేంద్ర ప్రభుత్వం ఆంధ్రులకు తీరని ఆశాభంగం కల్గించే ప్రకటన చేసినందుకు నిరసన వ్యక్తంచేస్తూ వరంగల్లు ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు 700 మంది నేడు 24 గంటలపాటు సామూహిక నిరాహార వ్రతం సాగిస్తున్నారు.

ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి, విశాఖ అనువైన స్థలం అని నిపుణు చేసిన ప్రసీజుల నివేదికప్రాతిపదికమీద, ఆంధ్ర ప్రజల న్యాయమైన కోర్కెలను కేంద్ర ప్రభుత్వం గుర్తించకపోవడం, విచారకరమైన విషయమని విద్యార్థి యూనియన్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

వరంగల్ కళాశాలకు చెందిన యింకొక నలుగురు విద్యార్థులుగల దళం నిరాహార దీక్ష ప్రారంభించింది.

ఆంధ్రులకు అశనిపాతం

పార్లమెంటు సభ్యుడు రఘునాథరెడ్డి ప్రభృతులు ప్రకటన

హైదరాబాద్, నవంబరు 5

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో, కేంద్ర ప్రభుత్వం యిచ్చిన ప్రకటన ఆంధ్ర ప్రజలకు అశనిపాతంలా తగిలింది ఆంధ్రులకు అన్యాయం జరిగిందని, రాష్ట్ర ప్రజలు భావించడం న్యాయసమ్మతమైనదే.

"ఆంధ్రుల సహేతుకమైన డిమాండ్‌ను కేంద్రప్రభుత్వం గుర్తించకపోవడం చాలా దురదృష్టకరం" అని, పార్లమెంటు సభ్యులు, శ్రీ కె. వి. రఘునాథరెడ్డి, కర్నూలు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ కె. విజయభాస్కర రెడ్డి నేడొక పత్రికా ప్రకటన యిస్తూ తెలిపారు.

విశాఖలో సమగ్రమైన ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించాలన్న తమ న్యాయమైన డిమాండ్ కోసం, ఆసువు లర్పించిన వీర ఆంధ్ర ప్రజలకు హృదయపూర్వక తెలియచేస్తున్నాం. ఆత్మనిగ్రహం, ధైర్యం, కృతనిశ్చయత, పట్టుదల కలిగిన, ఆంధ్ర ప్రజలు అభినందనీయులు. అని గూడాలపు ప్రకటనలో తెలిపారు. సాంకేతిక భౌగోళిక, పరిస్థితుల, సహజవనరులదృష్ట్యా, విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించడం, సరైన తర్కం అని వారు తెలిపారు. అందువల్ల బదవ ఉక్కుఫ్యాక్టరీ విశాఖలో నిర్మించాలన్న ఆంధ్ర ప్రజలను డిమాండ్‌ను ప్రధాన మంత్రి దృష్టికి తీసుకవస్తున్నాం.

"పిడుగుపాటు"

కడియాల గోపాలరావు వ్యాఖ్య

ప్రధాని ప్రకటన అశనిపాతం వంటిదని, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు యూనిటీ సెంటర్‌తరపున, శ్రీ కడియాల గోపాలరావు ఒక ప్రకటన యిస్తూ తెలిపారు.

విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించాలని, కేంద్ర మంత్రివర్గం, మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించాయని, పత్రికల ప్రకారంచదువుగా తెలుపరించి, ప్రభుత్వ నాయకులు ద్రోహం చేశారని అయిని తెలిపారు.

దీపావళి వేడుకలు జరుపవద్దు

రాజమండ్రి, నవంబరు 5

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సమస్యపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దగాకోరు విధానాలకు నిరసనగానూ, ఈపోరాటంలో బలియైనవారిపట్ల సంతాప సూచకంగానూ ఈ సంవత్సరం ప్రజలెవరూ దీపావళి ఉత్సవాలు, వేడుకలు జరుపరాదని నేడిక్కడ అఖిలపక్ష కమిటీ వారు విజ్ఞప్తి చేశారు.

మేడపాడు స్టేషను దగ్ధం

కొవ్వూరు రైల్వే స్టేషన్‌కు కొంత నష్టం

హైదరాబాద్, నవంబరు 6

విజయవాడ రైల్వే డివిజన్‌లోని మేడపాడు స్టేషన్‌ను ఉద్రేకపూరితులయిన ప్రజలు దగ్ధం చేశారని, దక్షిణ - మధ్య రైల్వే మండలం అధికారులు ప్రకటించారు.

ఇంజనీరింగ్ పరికరాల వ్యాన్‌ను పగులగొట్టి, అందులోవున్న పరికరాలు తీసుకుపోయారని అధికారులు ఆరోపిస్తున్నారు.

కొవ్వూరు రైల్వేస్టేషన్‌లో మహిళా ప్రయాణీకుల విశ్రాంతి గదికి నష్టం కల్గించారని వార్త.

హౌరా-మద్రాసు మెయిల్‌ను సామర్లకోట వద్దనే అధికారులు నిలిపివేశారు రాజమండ్రి దగ్గర ఆ బండిని నిలిపివేస్తారని అధికారులు ప్రకటించారు.

విజయవాడ డివిజన్‌లో ఈ రోజుకూడా రైళ్లు తిరగటంలేదు.

సదరన్, జనతాఎక్స్‌ప్రెస్‌ల నిలిపివేత

న్యూఢిల్లీ, నవంబరు 5

రేపు ఇక్కడనుండి విజయవాడకు బయలుదేరవలసిన సదరన్ ఎక్స్‌ప్రెస్, జనతా ఎక్స్‌ప్రెస్‌లనురద్దుచేసుకుంటూ ఉత్తర రైల్వే ఈరోజు ఒక ప్రకటన చేసింది.

రాజమండ్రిలో 144 సెక్షన్

రాజమండ్రి, నవంబరు 6

రాజమండ్రి - భవనేశ్వరంలో 144 సెక్షన్‌ను అమలు పరుస్తూ గత రాత్రి రాజమండ్రి డివిజనల్ మెజిస్ట్రేట్ ఉత్తర్వులు జారీ చేశారు.

15 రోజులవరకు యీ ఉత్తర్వు అమలులో వుంటుంది. నవంబరు 20 వరకు విద్యాలయాలన్ని మూసివేయబడినాయి.

రాజమండ్రి స్టేషన్‌లో రెండవ తరగతి ప్రయాణీకుల విశ్రాంతిగదికి ప్రదర్శకులు నష్టం కలించారని అధికారులు ఆరోపించారు.

బందరులో అమృతరావు బొమ్మ దహనం

బందరు, నవంబరు 6

ఉక్కు ఫ్యాక్టరీ సాధనకు అక్టోబరు 31వ తేదీనుండి సమ్మెచేస్తున్న బందరు విద్యార్థులు నిన్న నిషేధాజ్ఞలను ధిక్కరించి ప్రదర్శన జరిపారు. శ్రీ అమృతరావు దిష్టిబొమ్మను పట్టణ వీధుల్లో ఊరేగించి తగులబెట్టారు.

పోలీసులవచ్చి ప్రదర్శకుల్ని చెదరగొట్టారు.

దీపావళికి 10% స్పెషల్ రిబేటు

అన్ని రకాల "కోప్-ఫాబ్రిక్స్"

చేనేత వస్త్రాలపై

ఆంధ్ర ప్రదేశ్‌లోనూ, ఇతర రాష్ట్రాలలోనూ గల మా విక్రయశాలలలోనూ ఈ సంస్థానికి అనుబంధమైన అన్ని ప్రాథమిక చేనేత సహకార సంఘాలలోనూ ప్రస్తుతం అమలులోవున్న 5 పైసలు తగ్గింపుగాక ప్రతి రూ 1 కి మరో 5 పైసలు రిబేటు ఇవ్వబడును.

7-11-66 నుండి 21-11-66 వరకు

రూ 1 కి 10 పైసలు రిబేటు

కోప్-ఫాబ్రిక్స్ విరివిగాకొని ఆదాచేయండి

ఆంధ్ర చేనేత సహకార సంఘం లిమిటెడ్, విజయవాడ-3.

విద్యార్థి ఉద్యమాన్ని ఉధృతం చేయండి

రాష్ట్ర విద్యార్థిలోకానికి హైద్రాబాద్ నుండి విద్యార్థి ఉక్కు కార్యాచరణ కమిటీ పిలుపు

హైదరాబాద్, నవంబరు 5

ఆంధ్రజనానికి ఘోర అన్యాయం తలపెట్టి, వారి ఆశలను వమ్ము చేస్తూ, అయిదవ ఉక్కు ఫ్యాక్టరీ స్థలనిర్ణయ సమస్యపై కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రకటనను నిరసిస్తూ విద్యార్థి ఉక్కు కార్యాచరణసమితి తరపున శ్రీయుతులు యం. వెంకటరమణ, యస్. సుధాకరరెడ్డి నేడిక్కడ ఒక పత్రికా ప్రకటన చేశారు.

ఆంధ్ర ప్రజల న్యాయమైన, ప్రజాస్వామికమైన కోర్కెను పాలించేవరకు అన్నివిధాలా, బలీయమైన ఆందోళనోద్యమాన్ని సాగించవలసిందిగా, రాష్ట్ర విద్యార్థులను, ఇతరులను వారు విజ్ఞప్తి చేశారు.

"ఉక్కు ఫ్యాక్టరీ విషయమై పార్లమెంటులో ప్రధాని చేసిన ప్రకటన పన్నుతర్వాత విద్యార్థి ఉక్కు కార్యాచరణ కమిటీ నేడిక్కడ సమావేశమై విద్యార్థి ఆందోళనోద్యమాన్ని కొనసాగించాలని నిర్ణయించింది. న్యాయ సమ్మతమైన, ప్రజాస్వామికమైన ఆంధ్రప్రజల అభీష్టం నెరవేరే వరకు మరింత పట్టుదలతోనూ ఆందోళనోద్యమాన్ని కొనసాగించ వలసిందిగా విద్యార్థులకు ఇతరులకు కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది. ఉక్కుఫ్యాక్టరీ సాధనకు అత్యుత్సాహంతోనూ, దృఢ నిశ్చయంతోనూ నిరాహార దీక్ష చేసిన విద్యార్థులను కమిటీ అభినందిస్తున్నది. ఈ రోజు 16 మంది విద్యార్థులతో బదవవిద్యార్థి దళం ప్రభుత్వ నిరాహారం చేయడం నిరాహారదీక్ష ప్రారంభించింది.

దీక్షను నిరమిస్తూ శ్రీ అమృతరావుచేసిన ప్రకటనను విద్యార్థి ఉక్కు కార్యాచరణ సమితి నిరసిస్తున్నది.

విద్యార్థులు రాష్ట్ర వ్యాపితంగా సాగిస్తున్న ఆందోళనోద్యమం అయిదవ ఉక్కు ఫ్యాక్టరీ సాధనకేగాని, దగినమాట పోలీసు ప్రయత్నించిన శ్రీ అమృతరావు నిరాహార దీక్షను సాధనగా మాత్రం కాదని కమిటీ స్పష్టం చేసింది. శ్రీ అమృతరావు మరో ఆలోచనతో దీక్ష విరమించమన్ని కమిటీ తీవ్రంగా నిరసించింది. ప్రత్యేకంతో చెలగాటమాడవద్దని శ్రీ అమృతరావు నిరాహార దీక్షతో ప్రత్యక్షంగా ఇబ్బందిపడుతున్నదని కమిటీ అభిప్రాయపడింది. పరిస్థితి నిరాహారదీక్షను పూడుకొని నష్టపోకుండా కాపాడని కమిటీ శ్రీ అమృతరావుకు సలహా ఇచ్చింది.

ఈ తరుణంలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులంతా ఏకమై, రాష్ట్ర వ్యాపిత విద్యార్థి కార్యాచరణ సమితిని ఏర్పాటు చేయాల్సి వుంటుందని కమిటీ నొక్కి చెప్తున్నది.

ఆంధ్రప్రజలకు మోసం చేసిన ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా ఇవ్వాలని, అలాగే, కేంద్రంలోని పనికిమాలిన, స్వార్థపరులైన ఆంధ్ర మంత్రులు రాజీనామా నివ్వాలని కమిటీ డిమాండ్ చేస్తున్నది.

రాష్ట్రంలో పలుప్రాంతాలలో 21 నుండు పాలాలను బలిగొన్న పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరపాలని కమిటీ డిమాండ్ చేస్తున్నది."



విశాలాంధ్ర

శ్రీ మక్దుం నిరాహారదీక్ష

కమ్యూనిస్టు నాయకులు శ్రీ మక్దుం, జంటనగరాలలో ఆహార ధాన్యాల ధరలను తగ్గించాలనే కోర్కెపై పదిరోజులుగా నిరాహార దీక్ష సాగిస్తున్నారు. శ్రీ మక్దుంపట్ల సానుభూతిగా ఈ పాటికే హైదరాబాదులో పెక్కు కార్మికసంఘాలు ప్రదర్శనలు జరిపాయి. కొందరు ప్రజాసేవకులు సానుభూతిగా నిరాహారదీక్షలు ప్రారంభించారు.

సామాన్య ప్రజానీకం వాడుకునే ముతకరకం బియ్యం కిలో 69 పైసలకు అమ్మించాలనే కోర్కెపై ఈ దీక్ష సాగుతున్నది.

ఇది అతి న్యాయమైన కోర్కె. ప్రస్తుతం హైద్రాబాద్, సికింద్రాబాద్ నగరాలలో ముతకబియ్యం కిలో 79 పైసలు పలుకుతున్నది. మేలు రకం బియ్యం 92 పైసల వరకూ వుంది.

దళారీలకు, మిల్లు వ్యాపారస్థులకు అధిక లాభాలను సమకూర్చి పెట్టే ప్రభుత్వ విధానంవలనతప్ప, బియ్యం ధర ఇంత హెచ్చుగా ఉండవలసిన అవసరం లేనేలేదు.

1966 ఫిబ్రవరిలో జంట నగరాలలో రేషనింగ్ అమలు జరిపినప్పటినుండే బియ్యం ధర క్రమేపీ పెరుగుతూ ఉండటం విశేషం.

ఫిబ్రవరిలో కిలో బియ్యం 74 పైసలు కాగా, మార్చిలో 78 అయి మే నెలకల్లా 79 అయింది.

రైతుల దగ్గరనుండి హెచ్చు ధరకు కొంటున్నందున సహజంగా ధర పెరిగిందంటూ ముఖ్యమంత్రి అసత్య ప్రకటనలు చేస్తున్నారు. గ్రామీణ రైతాంగానికి, పట్టణ కార్మికవర్గానికి మధ్య వైరుధ్యం సృష్టించటానికి యత్నిస్తున్నారు.

వాస్తవం అది కానేకాదు, రైతుల వద్దనుండి కిలో ధాన్యం 30-32 పైసలకే దళారీలు, మిల్లర్లు కొనుగోలు చేస్తున్నారు. కిలో ధాన్యానికి 38 పైసలని ప్రభుత్వం నిర్ణయించినా ఆధర రైతుకు అందటంలేదు.

అంత తక్కువ ధరకుకొన్న మిల్లర్లు ఆహార కార్పొరేషన్‌కు కిలో బియ్యం 63 పైసల చొప్పున అమ్ముతున్నారు. కిలోకి 7 పైసల వరకు లాభం పొందుతున్నారు.

తిరిగి ఆ బియ్యాన్ని ప్రభుత్వం ప్రజలకు కిలో 69 పైసలచొప్పున అమ్ముతున్నది.

ప్రభుత్వం సరాసరి ధాన్యసేకరణ చేయక మిల్లర్లపై ఆధారపడటం, వారికి అధిక లాభాలను చేకూర్చటం అనే రెండు చర్యల వల్ల ఈ విధంగా బియ్యం ధర పెరిగిపోతున్నది.

ప్రజాందోళన ఫలితంగా ఇటీవల విజయవాడలో ప్రభుత్వం బియ్యంధర తగ్గించింది. గుంటూరు, తదితర ప్రాంతాలలోకూడా అలాగే జరిగింది. ఈ ప్రాంతాలలో సైతం అధికారులు మొదట్లో ఏ పరిస్థితులలోనూ ధరలుతగ్గించటం సాధ్యం కాదని వాదించారు. తీరా ప్రజాందోళనకు లొంగి మిల్లర్ల లాభాలను కొంతవరకు అదుపులో పెట్టటానికి అంగీకరించక తప్పలేదు.

హైద్రాబాద్, రాష్ట్ర రాజధానీ నగరం. 15 లక్షలమంది ప్రజానీకం గల పట్టణం. ఆహారధాన్యాల ధరలతోపాటు ఇతర అన్ని సరకుల ధరలుకూడా పెరిగిపోతున్నాయి.

1964లో కిలో బియ్యం 48 పైసలుగా వుంది, ఇప్పటికి 79 పైసల వరకూ హైద్రాబాద్‌లో పెరిగిందంటేనే గత రెండేండ్లలో రాజధానిలో ధరలు పెరిగి ప్రజలు ఎంతగా ఇబ్బందులపాలవుతున్నారో బోధపడుతుంది. హైద్రాబాద్‌లో సూపర్ మార్కెట్ ఏర్పరుస్తామంటూ ఇటీవలివరకూ ప్రభుత్వం ప్రకటిస్తూ వచ్చింది. తీరా ఇప్పుడు ఆ పథకాన్నికూడా వాయిదా వేస్తున్నది. ప్రజల ఇబ్బందులను పెడచెవిని పెట్టే ధోరణిని అవలంబిస్తున్నది.

బియ్యం ధర తగ్గింపుకై శ్రీ మక్దుం సాగిస్తున్న నిరాహారదీక్షకు జంటనగరాలలోని ప్రజానీకం మాత్రమేకాక, రాష్ట్రంలోని ప్రజానీకం యావత్తు అండదండలు ఇవ్వగలరు.

రాష్ట్ర ప్రభుత్వం తన మొండి వైఖరిని విడనాడి, రాజధానీ నగరంలో బియ్యం ధరలను తగ్గించేందుకు సత్వరచర్యలు తీసుకోవటం అవసరం.

జాతీయ స్థాయిలో డి. ఏ. సూత్రం

అవసరమని రాష్ట్ర ఉద్యోగుల అఖిల భారత మహాసభ సూచన

తిరువనంతపురం, నవంబరు 6

కరువుభత్యం చెల్లింపును జాతీయ ప్రాతిపదికమీద క్రమబద్ధం చేసేందుకు, ఒక సూత్రం రూపొందించబడాలి. ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ వర్తించేదిగా వుండాలి. అలాంటి యేర్పాటు జరిగేవరకు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రంతో సరిసమానంగా కరువు భత్యం చెల్లించబడాలి. అని నిన్న యిక్కడ ముగిసిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల అఖిలభారత మహాసభ డిమాండు చేసింది.

జీవితావసరాలకు అనుగుణమైన వేతన స్థాయిని మొదట నిర్ధారణచేసి, దాని ఆధారంగా మొత్తం వేతన వ్యవస్థను పునర్నిర్ణయించాలి అని యీ మహాసభ మరో తీర్మానంలో డిమాండు చేసింది.

ఉపాధ్యాయుల వేతనాల విషయంలో కొఠారి కమిషన్ నివేదికను ప్రభుత్వం అమోదించాలని కూడా యీ మహాసభ డిమాండ్ చేసింది.

వచ్చే సంవత్సరానికి అఖిలభారత సమాఖ్య అధ్యక్షులుగా శ్రీ అరవిందహెగ్డేను, శ్రీ ఏ. ప్రసాదులును ప్రధాన కార్యదర్శిగాను మహాసభ ఎన్నుకున్నది.

బొంబాయిలో వ్యాపార సంస్థల మూత

బొంబాయి, నవంబరు 4

బొంబాయిలో 63 వ్యాపార సంస్థలు దాదాపు 25,000 దుకాణాలు, వ్యాపార సంస్థలు ఒక రోజు బంద్‌జరిపాయి.

లోహ పరిశ్రమల్లో పనిచేసే 1500 మంది కార్మికులు సమ్మె చేస్తున్నదృష్ట్యా ఇనుప వస్తువుల మార్కెట్టు గతవారం రోజులనుండి మూసివేయబడినవి. ఈ ఇనుప దుకాణాదారులనుబలపరుస్తూ పై 63 వ్యాపార సంస్థలు బంద్‌ను నిర్వహించాయి.

లోహ పరిశ్రమల్లో పని చేసే కార్మికులు తమ వేతనాల్ని పెంచాలని, తక్షిణమే తాత్కాలిక భృతిని ఇవ్వాలని కోరుతూ అక్టోబరు 24 నుండి సమ్మె చేస్తున్నారు.

బట్టుపని పరిశ్రమలకు చెందిన 15,000 పని వారులు తమ వేతనాల్ని నూటికి 35 శాతం పెంచాలని, పని పద్ధతులలో అభివృద్ధికొరకు రివాయితు చేస్తూ నిన్నటినుండి నిరవధిక సమ్మెను ప్రారంభించారు.

'మదాడి' కార్మికులు 8,000 మంది వేతనాల పెంపుదలను కోరుతూ సమ్మె చేస్తున్నారు.

ఇరవైవారుసు పరగణాలలో జిల్లా పరిషత్ ఉద్యోగులు సమిష్టిగా వర్తించుటకు దిగివచ్చి తమ్ము రాజీనామాలనుకూడా వెనక్కి తీసుకున్నారు. చెందిన యిద్దరు పోలీసులతోసహా 4 గురు అరెస్టు చేయబడినారు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సమస్యపై

ఎవరు ఎవరిని మోసగించారు?

—'వ్యాఖ్యాత'

"నేను మోసపోయాను, మోసపోయి దీక్ష విరమించాను" అంటున్నారు శ్రీ అమృతరావు. పార్లమెంటులో విశాఖ ఉక్కుఫ్యాక్టరీ విషయమై కేంద్రం చేసిన ప్రకటన తనను నిస్పృహ కలించించంటున్నారు ఆంధ్ర ముఖ్యమంత్రి. అమృతరావుగారు నిజంగానే మోసపోయారనుకుంటే, ఆయన్ని మోసగించిందెవరు? బ్రహ్మానందరెడ్డా కాదా? కేంద్రం విశాఖపట్నం సుముఖంగా నిర్ణయం చేయబోతున్నదని నమ్మబల్కించి, ఆయనేకదా? కేంద్రం అలాంటి హామీ ప్రకటించలేదు. ఆంధ్ర ప్రజల్ని దారుణంగా మోసగించేందుకు కేంద్రమే ఉద్దేశపూర్వకంగా మంత్రివర్గ ఉపసంఘనిర్ణయమంటూవార్తనుపొక్కజేసింది.

అసలు మోసకారులెవరో పట్టుకోడం కొంతకష్టమే. అనవసరంకూడాను. ఎవరేమి చెప్పినా, ఏది చెప్పినా దగాపడింది మాత్రం ఆంధ్ర ప్రజ లనేది నిర్వివాదం. కేంద్రమూ, రాష్ట్రప్రభుత్వమూరెండుకలిసిఆంధ్రప్రజల్ని దగాచేశాయి. కేంద్రంసదాభిప్రాయంగురించిఆంధ్ర ప్రజలు ఆశలుపెట్టుకోరాదనేది స్పష్టమైంది. ఉక్కు ఫ్యాక్టరీ కోసమైనా, మరో న్యాయమైన కోర్కె దేనికోసమైనా సరే, మనం పోరాటంమీద, మన దేశభక్తుల త్యాగాలపైన ఆధారపడ్డంతప్ప మరో మార్గంలేదు. పోరాటం లేకుండా ఆంధ్రుల్ని కేంద్రం మన్నించింది యేనాడూలేదు. పాటి శ్రీరాములు ఆత్మాహుతి జరిగేతనా; ఆంధ్ర ప్రజల క్రోధావేశాలు పెల్లుబికి ఒక మహోద్యమం వస్తేగాని మనకు స్వరాష్ట్రం రాలేదు.

కేంద్రంలో సంజీవరెడ్డి, సంజీవయ్య, రమురామయ్యలమీద ఆశ పెట్టుకున్నాడటం యిందుకనే, వాళ్లు తమ పాపాలకు ప్రాయశ్చిత్తం చేసుకోవడానికి దొక్కటే మార్గం. వారిలో యింతా యేకోశానైనా నీతి, నికాయితీవుంటే తక్షణం చేయవలసింది యిదే. కేంద్రంలోని ఆంధ్రమంత్రు లందరూ రాష్ట్రప్రజలపట్ల తన విధి నిర్వహణలో ఘోరంగా విఫలమైనారు. విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ తా పందరికీ అభిమతమే అని, అయితా తాము నిస్సహాయులమని వారు చెప్పుకోవడంలో అర్థంలేదు. అదే నిజమైతే వారు తమ పదవులను రాజీనామాలిచ్చి వైదొలగడమే చేయవలసింది.

మహారాష్ట్ర భాషారాష్ట్రసమస్య మీద శ్రీ సి. డి. దేశముఖ్, స్వరాష్ట్రంలో భాషాపోషణ సందర్భంలో శ్రీ సి. సుబ్రహ్మణ్యం తమ పదవులను రాజీనామా లిచ్చారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిలోవున్న శ్రీ బ్రహ్మానందరెడ్డి రాజీనామా యివ్వాలి. ఆయన మైనవున్న పెద్దనైతికబాధ్యత అదివిశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ కాయమని ఆంధ్ర ప్రజల్ని నమ్మించింది ఆయనే. కేంద్రం తనను మోసగించిందని ఆయన భావించినా, కేంద్రం వైఖరికి అసమ్మతిగా ఆయన రాజీనామా యివ్వాలి. లేదా, ఆంధ్ర ప్రజలకు జరిగిన మహాఘోరంలో భాగస్వామి అయినకూడా ఆయన తన పదవినుండి వైదొలగవలసిందే.

ఆంధ్ర మంత్రివర్గమూ, కేంద్రంలోని ఆంధ్ర మంత్రులూ రాజీనామాలివ్వడంద్వారా ఆంధ్ర ప్రజల ఉద్యమానికీ, ఉక్కు ఫ్యాక్టరీ కోసం జరుగుతున్న ఆందోళనకూ పుష్టి చేకూర్చి నట్లవుతుంది. వారలా చేస్తే కేంద్రంలో కొత్త ఆంధ్రమంత్రులు యెవరూ చేరేందుకుగానీ, రాష్ట్రంలో మరొక మంత్రివర్గం యేర్పాటు చేసేందుకు గానీ అస్కారం వుండదు. ఆంధ్రవారు గుర్తించేలా చేయాలి.

లోను, కేంద్రంలో కూడా తలుగులేని ప్రతిష్ఠంభన యేర్పడుతుంది. ఆంధ్ర ప్రదేశ్ అంతటి పెద్ద రాష్ట్రానికి ప్రాతినిధ్యం లేకుండా కేంద్రం ఏంచేస్తుంది? ముక్కోటి ఆంధ్ర ప్రజలు ఏకవ్యక్తిగా నిలిచినప్పుడు కేంద్రం మన రాష్ట్రంలో గవర్నర్ పరిపాలన ప్రవేశ పెట్టగలదా? (ప్రాంతీయ విభేదాలన్నింటినీ పోనీలి. ముక్కోటి ఆంధ్రులమధ్య ధాన సమైక్యత సాధింపగలిగినది యీ ఉక్కు ఫ్యాక్టరీ కోర్కె అనే విషయం విస్మరింతరాదు.) కాంగ్రెస్ కేంద్ర నాయకత్వానికి యిది ఒకపెద్ద రాజకీయ సమస్యే అవుతుంది. అప్పుడు వారు వెనుకముందు తమ వైఖరిని పునరాలోచించుకోక తప్పదు.

అయితే, సంజీవరెడ్డిగానీ, బ్రహ్మానందరెడ్డిగానీ తమంతట తామై రాజీనామా లిస్తారని ఆశించలేం. వారికి పదవులంటే ప్రాణం. ప్రజాందోళన ఒక్కటే వారిచేత రాజీనామా లిప్పించగలదు.

ఆంధ్ర ప్రజలు యిందుకోసం శాంతియుతంగానే, అయినా పట్టుదలతో ఆందోళన చేయాల్సివుంటుంది. ఉద్యమాన్ని విస్తృతపరచాల్సి వుంటుంది. పాలకపార్టీ సభ్యులుగా, సాధారణ కాంగ్రెసువారుకూడా తమ నాయకులు చేసిన పాపం తమకూ చుట్టుకుందనే యదార్థాన్ని గుర్తించేలా చేయాలి, తమ నాయకులచేత రాజీనామా యిప్పించినప్పుడే తమ తలకు చుట్టుకున్న ఆపాప పంకిలాన్ని శోధనం చేయగలమని వారు గుర్తించేలా చేయాలి.

ఉత్తరప్రదేశ్ విద్యార్థులపై దమనకాండ

(1వ పేజీ తరువాయి)

పోయి హోంమంత్రి దిష్టిబొమ్మను తగలబెట్టారు.

వెంటనే పోలీసులు వారిపైన లాఠీఛార్జీ చేసి, వారిని తరిమివేశారు. అదేసమయంలో విద్యార్థి నాయకులను, సుమారు 25 మంది విద్యార్థులను పోలీసులు అరెస్టుచేశారు.

దాంతో విద్యార్థులు రెచ్చిపోయి, వివిధ కేంద్రాల్లో విద్యార్థులు గుమిగూడి పెరిపోన్ జంక్షన్ పెట్టెలను, విద్యుత్ తీగలను నాశనం చేశారు.

విశ్వవిద్యాలయానికి 20 గజాల దూరంలోనే ఉన్న విద్యుద్శక్తి ఉప కేంద్రంలోని రికార్డులను, వర్నిచర్‌కు కొంతమంది విద్యార్థులు నిప్పు పెట్టారు.

వారిని చెదరగొట్టడానికి ప్రయత్నిస్తున్న పోలీసులపై మరొక విద్యార్థుల సమూహం రాళ్ళు రువ్వటం ప్రారంభించింది.

అదే వారినిపోతున్న పోలీసు వ్యాన్‌ను ఆపి నిప్పు పెట్టారు.

నిరవధికంగా విద్యా సంస్థల మూసివేత

నేడు పట్టణంలో జరిగిన ఘటనల దృష్ట్యా అలహాబాదు పట్టణంలోని, జిల్లాలోని కళాశాలలను, హైస్కూళ్ళను జిల్లా అధికార్లు ఉత్తరువుమేరకు నిరవధికంగా మూసివేశారు.

పోలీసులు విద్యార్థుల్ని చెదరగొట్టడంలో విఫలమవడంతో, వారు బాష్పవాయువు ప్రయోగించారు. దీంతో పోలీసులకు, విద్యార్థులకు మధ్య రెండు గంటలపాటు హోరాహోరీ పోరాటం జరిగింది.

పోలీసులు ముందుకు వెళ్ళినప్పుడల్లా, విశ్వవిద్యాలయ హాస్టళ్ళలోని విద్యార్థులు రాళ్ళవర్షం కురిపించేవారని డిప్యూటీ సూపరింటెండెంట్ పత్రికలవారికి తెలియజేశారు. ఆ సందర్భంలో సాయుధ పోలీసులు హాస్టళ్ళనుండి విద్యార్థులను బయటికి వెళ్ళగొట్టడానికి అక్కడకుప్రవేశించారనిచెప్పారు.

హాస్టళ్ళలో పోలీసులు విద్యార్థులపై లాఠీఛార్జిచేసి, 30 మందిని అరెస్టు చేసినట్లు తెలియజేశారు. విద్యార్థులు తర్వాత వెనక్కి హాస్టళ్లో చేరగా, పోలీసులు అక్కడికి కూడా వెళ్ళి ఐదుగుర్ని అరెస్టు చేసినట్లు తెలియజేశారు.

ఉద్రిక్తత యింకా కొనసాగుతోంది. పోలీసులు విశ్వవిద్యాలయ ప్రాంతంలో గస్తీ తిరుగుతున్నారు.

నమ్మోపిలుపు

విద్యార్థులు వ్యక్తంచేసిన అసంతృప్తి కారణంగా, ప్రభుత్వం విద్యా సంస్థలకు అప్పచేసినగ్రాంటులనుతిరిగియివ్వాలనీ, అరెస్టు చేసిన విద్యార్థులను విడిచిపెట్టాలనీ కోరుతూ ఉత్తరప్రదేశ్ విద్యార్థుల కార్యావరణసంఘం విద్యార్థుల సమ్మెకు పిలుపు యిచ్చింది.

ఉత్తర ప్రదేశ్‌లో బస్సులన్నీ నేడు ఆపు చెయ్యబడ్డాయి

పాఠశాలలు, కళాశాలలకు అధికార్లు నేడు సెలవు ప్రకటించారు.

అలహాబాదు జిల్లాలో నేటి నుండి 15 రోజులపాటు 144 సెక్షను ప్రకటించారు.

విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ ఖండన

విశ్వవిద్యాలయ ఆవరణలోకి అధికార్ల అనుమతి లేకుండా నేటి సాయంత్రం కూడా పోలీసులు ప్రవేశించినందున వైస్‌ఛాన్సలర్ శ్రీ ఆర్.కె. నెహ్రూ నేడు విచారం వ్యక్తం చేశారు.

విశ్వవిద్యాలయ ప్రాంతంలో పోలీసులు జరిపిన హింసాదౌర్జన్యాలను ఖండిస్తూ ఆయన ఒక పత్రికా ప్రకటన చేశారు. శాంతియుత వాతావరణాన్ని అకస్మాత్తుగా ఉద్రిక్తతగా మరుచేసి విచారం వ్యక్తం చేశారు.

నేడు జరిగిన ఘటనలలో పాల్గొన్నవారిలో అత్యధిక సంఖ్యాకులు విశ్వవిద్యాలయ విద్యార్థులుకారనీ, కొన్ని ఘటనలను తాను స్వయంగా చూడ్డంవల్ల తెలుసుకున్నానని వైస్‌ఛాన్సలర్ అన్నారు.

ఉద్రిక్త ఘటనలలో గాయపడిన విద్యార్థులకు పోలీసులకు ఆయన సానుభూతి తెలియజేశారు.

మీరట్ కళాశాల విద్యార్థులపై లాఠీచార్జి

మీరట్, నవంబరు 5

ఈరేగింపు జరపడానికి ప్రయత్నిస్తున్న మీరట్ కళాశాల విద్యార్థులపై, కళాశాలకు ఎదురుగా పోలీసులు నేడు బాష్పవాయు ప్రయోగం, లాఠీఛార్జీ చేశారు.

కళాశాల ఆవరణనుండి రాళ్ళు వేస్తున్న విద్యార్థులను అక్కడనుండితరిమివెయ్యడానికి పోలీసులు కళాశాల ఆవరణలో ప్రవేశించారనికూడా జిల్లా మేజిస్ట్రేటు చెప్పారు.

ఈ ఘటనలో ఏడుగురు పోలీసులతోసహా 33 మంది విద్యార్థులు గాయపడ్డారు.

తర్వాత విద్యార్థులు కళాశాలకు ఎదురుగా వున్న పోస్టాఫీసుకు నిప్పుపెట్టగా, అది పూర్తిగా కాలిపోయిందని చెప్పారు.

ప్రిన్సిపాల్ నిరసన

విద్యార్థులు ఈరేగింపు జరపడానికి ప్రయత్నించనేలేదనీ, పగటి కళాశాల విద్యార్థులు యిళ్ళకు వెళ్ళుతూంటే పోలీసులు నిరోధించడంతో ఉద్రిక్తత ఏర్పడిందనీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సి. సాన్లానా తెలియజేశారు. విద్యార్థులు తిరిగి కళాశాలకు రావడంతో పోలీసులు విద్యార్థులపైనా, కళాశాల నిర్బంధిస్తాన విధక్షణా రహితంగా లాఠీఛార్జి చెయ్యడం ప్రారంభించారనీ తెలియచేశారు.

చీఫ్ ప్రొక్టార్ కూడా గాయపడిన వారిలో ఉన్నారని ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రికి ప్రిన్సిపాల్ తంతి

పోలీసులు అకారణంగా కళాశాల ఆవరణలోకి దూరబడి విద్యార్థులపైనా, కళాశాల నిర్బంధిస్తాన విధక్షణా రహితంగా లాఠీఛార్జి చేశారనీ, వైస్సు లేబరేటరీ, యితర ఆస్తులను పూర్తిగా ధ్వంసం చేశారనీ కళాశాల ప్రిన్సిపాల్ రాష్ట్ర ముఖ్యమంత్రికి టెలిగ్రాం ద్వారా తెలియజేశారు.

విద్యార్థులు ఏవిధమైన ఈరేగింపు జరపడానికి నిర్ణయించుకోలేదనీ, పగటి కళాశాల విద్యార్థులు యిళ్ళకు వెళుతుంటగా పోలీసులు వారిని నిరోధించారనీ, విద్యార్థులు కళాశాలకు రాగానే పోలీసులు విధక్షణా రహితంగా వారిపై లాఠీఛార్జీచేశారనీ జిల్లా మేజిస్ట్రేటుకు రాసిన లేఖలో ఆయన తెలియజేశారు.

పోలీసుల చర్యలు 'పాశవికం'గా వున్నాయనీ, యిట్టి చర్యలతో విద్యార్థుల్ని అణచివేయాలనుకోవడం తప్పు అనీ కూడా ఆయన తెలియజేశారు.

యువజనసంఘ ఖండన

మీరట్ కళాశాలలో పోలీసులు జరిపిన లాఠీఛార్జిని ఖండిస్తూ, అటువంటి చర్యలు రాష్ట్రంలో శాంతిని నెలకొల్పలేవని సమాజవాది యువజనసంఘం నేడు తెలియజేసింది.

అటువంటి చర్య విద్యార్థుల్ని పురికంగా రెచ్చగొడుతుందని, పరిస్థితుల్ని తీవ్రతరం చేస్తుందనీ సమాజవాది యువజనసంఘ సంయుక్త ప్రధాన కార్యదర్శి ఒక ప్రకటనలో తెలియజేశారు.

బార్ అసోసియేషన్ ఖండన

మీరట్ కళాశాలను ఎదురుగావున్న కోర్టు ఆవరణలోకి పోలీసులు ప్రవేశించి, బార్ సభ్యులపైనా, గుమాస్తాలపైన తదితర వ్యక్తులపైన కూడా లాఠీఛార్జి చేశారు.

పోలీసుల చర్యలను ఖండిస్తూ, పట్టణ మేజిస్ట్రేటును, పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటును సస్పెండు చెయ్యాలనీ, యీ ఘటనలపై న్యాయవిచారణ జరపాలనీ బార్ అసోసియేషన్ ఒక తీర్మానంలో కోరింది.

అధికారు అన్ని పాఠశాలలను, కళాశాలను నిరవధికంగా మూసివేస్తూ ఉత్తరువు చేశారు. వాటిలో నుండి విద్యార్థులను పంపివేయవలసిందిగా కళాశాల ప్రిన్సిపాళ్ళను కోరారు.

లూథియానాలో విద్యార్థుల అసంతృప్తి

లూథియానా, నవంబరు 5

ఇక్కడ విద్యార్థులు నాలుగు ప్రభుత్వ బస్సులను తగలబెట్టారని ఆరోపించారు.

పోలీసుల బందోబస్తు తీవ్రం చేశారు.

జలంధర్ ప్రాంత పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్‌జనరల్ నేటిరాత్రి ఇళ్ళుతగలబడ్డ జరిగిన ఘటనపై విచారణ జరుపుతున్నారు.

వియత్నాం పోరాటం

గెరిల్లాల చేతిలో లక్ష శత్రుసైన్యం హతం

9 నెలలలో వియత్నాంగ్ సాధించినవిజయం

హాంగ్‌కాంగ్, నవంబరు 5

ఈ సంవత్సరం మొదటి 9 మాసాల్లో వియత్నాంగ్ దళాలు లక్షమంది శత్రుసైనికులను వధించాయని దక్షిణ వియత్నాం విముక్తి సంఘటన వార్తాసంస్థ ప్రకటించింది.

వీరిలో 45 వేలమంది అమెరికా సైనికులు 8 వేలమంది దక్షిణ వియత్నాం సైనికులు ఉన్నారని తెలిపింది. అమెరికా దాని కీలుబొమ్మ రాజ్యాలకు చెందిన 16 బెటాలియన్లు, 112 కంపెనీలు 172 ఫాటూన్లనుగలుపడికాయని పేర్కొన్నది.

పలు వాదాన్ని శాశ్వతం చేస్తున్న శ్వేతజాతి పరిపాలన

ఉఫాంట్ నిశిత విమర్శ

ఐ. రా. స నవంబరు 5

దక్షిణాఫ్రికా, రొడీషియా, పోర్చుగల్ దేశాలు అనుసరిస్తున్న విధానాలను, ఐ.రా.స ప్రధాన కార్యదర్శి ఉఫాంట్ నేడు తీవ్రంగా విమర్శించారు. ఆఫ్రికా సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అడిస్ అబాబాలో జరుగుతున్న ఆఫ్రికా దేశాల బహిష్కారాన్ని సమావేశానికి ఆయన ఒక సందేశంయిస్తూ దక్షిణ రొడీషియా శ్వేతజాతి దురహంకారులు అనుసరిస్తున్న విధానాలను తూర్పారబట్టారు.

నైరుతి ఆఫ్రికాలో దక్షిణాఫ్రికా పెత్తనం అంతం కావాలని ఐ.రా.స యిచ్చిన ఆదేశం చాలా దూరదృష్టితో కూడుకొన్న నిర్ణయం" అని ఆయన వర్ణించారు.

దక్షిణాఫ్రికాలోని, అనేక లక్షలమంది ప్రజలపై పశుకం ప్రకారం వివక్షతను విధిస్తూన్నారనీ, ఆఫ్రికా, పోర్చుగల్ ప్రాంతాలలో వలసవాదాన్ని శాశ్వతం చేయడాన్ని ఆయన పూర్తిగా ఖండించారు.

ఉఫాంట్ యింతవరకు యిలాంటి తీవ్రమైన ప్రకటనను విడుదల చేయలేదని ఐరాస వర్గాలవారు చెప్పారు.

శ్వేతజాతి పరిపాలనకు వ్యతిరేకంగా, తమ కోర్కెలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని, ఆయన ఆఫ్రికా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అణ్వాస్త్ర రహిత దేశాల సభకై పాక్ సూచన

ఐ రా స లో రాజకీయ కమిటీలో తీర్మానం

ఐ రా స, నవంబరు 5

అణ్వాస్త్రరహిత దేశాల మహాసభను పిలవాలని పాకిస్తాన్ నిన్న ఐ రా స లో విజ్ఞప్తిచేసింది. ఇలాంటిసభ సకల అణ్వాస్త్ర రహితదేశాల ప్రయోజనాల సామరస్యానికీ, వాటిమధ్య సహనస్థాయానికీ, అణ్వాస్త్ర రహిత దేశాల మధ్య, అణ్వాస్త్ర దేశాలన్నింటిమధ్య సంభాషణలు ప్రారంభం చేయడానికి ఉపకరిస్తుందని పాక్ ప్రతినిధి సూచించారు.

ఐ రా స రాజకీయ కమిటీలో జెమైకా, సౌదీఅరేబియాలతో కలిసి పాక్ ప్రతినిధి ఈ తీర్మానం ప్రతిపాదించారు.

నిరాయుధీకరణ ఒప్పందం చేసుకోవాలని, అణ్వాస్త్ర దేశాలపై ఒత్తిడి తేవడానికి జెనీవా సభలో అభినందనలు చేసే సమయం కృషికి సభ్యదేశాలు ఒప్పించడానికి తోడ్పడ్డ ప్రపంచ దేశాలన్నింటికీ నిరాయుధీకరణ సభ జరపాలని గత సంవత్సరం అభినందనలు యిచ్చిన పిలుపును ప్రతిబంధకం కలిగించడానికి ఓహూకా పాక్ ఈమధ్యన చేసినవుంత వచ్చునని అభినందనలు అనుమానిస్తున్నాయి.

ఇలాంటి సభవల్ల ప్రయోజన మేమీ లేదని, ఐ. రా. స. లక్ష్యాన్ని ఐ. రా. స, ద్వారాగాని, 18 దేశాల జెనీవా సభ ద్వారాగాని సాధించవచ్చునని న్యూజిలాండు ప్రతినిధి నిన్న విమర్శించారు.

దీనికి పాక్ ప్రతినిధి సమాధానం చెబుతూ ఈ మహాసభను సర్వవ్యాపిత ప్రాతినిధ్యం కల్పించడం తమ లక్ష్యమని వాదించారు.

ఐరాస సకల అణ్వాస్త్రదేశాల మధ్యలేదా అణ్వాస్త్ర రహిత దేశాలమధ్య సంభాషణలు ప్రారంభింప సాధ్యం కాదనేదిస్పష్టమన్నారు. ఈ సందర్భంగా పాక్ ప్రతినిధి వరోక్షంగా భారత దేశాన్ని విమర్శించడానికి పూనుకొన్నారు.

రాసిన లేఖలో ఆయన తెలియజేశారు.

పోలీసుల చర్యలు 'పాశవికం'గా వున్నాయనీ, యిట్టి చర్యలతో విద్యార్థుల్ని అణచివేయాలనుకోవడం తప్పు అనీ కూడా ఆయన తెలియజేశారు.

యువజనసంఘ ఖండన

మీరట్ కళాశాలలో పోలీసులు జరిపిన లాఠీఛార్జిని ఖండిస్తూ, అటువంటి చర్యలు రాష్ట్రంలో శాంతిని నెలకొల్పలేవని సమాజవాది యువజనసంఘం నేడు తెలియజేసింది.

అటువంటి చర్య విద్యార్థుల్ని పురికంగా రెచ్చగొడుతుందని, పరిస్థితుల్ని తీవ్రతరం చేస్తుందనీ సమాజవాది యువజనసంఘ సంయుక్త ప్రధాన కార్యదర్శి ఒక ప్రకటనలో తెలియజేశారు.

బార్ అసోసియేషన్ ఖండన

మీరట్ కళాశాలను ఎదురుగావున్న కోర్టు ఆవరణలోకి పోలీసులు ప్రవేశించి, బార్ సభ్యులపైనా, గుమాస్తాలపైన తదితర వ్యక్తులపైన కూడా లాఠీఛార్జి చేశారు.

పోలీసుల చర్యలను ఖండిస్తూ, పట్టణ మేజిస్ట్రేటును, పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటును సస్పెండు చెయ్యాలనీ, యీ ఘటనలపై న్యాయవిచారణ జరపాలనీ బార్ అసోసియేషన్ ఒక తీర్మానంలో కోరింది.

అధికారు అన్ని పాఠశాలలను, కళాశాలను నిరవధికంగా మూసివేస్తూ ఉత్తరువు చేశారు. వాటిలో నుండి విద్యార్థులను పంపివేయవలసిందిగా కళాశాల ప్రిన్సిపాళ్ళను కోరారు.

యూథియానాలో విద్యార్థుల అసంతృప్తి

లూథియానా, నవంబరు 5

ఇక్కడ విద్యార్థులు నాలుగు ప్రభుత్వ బస్సులను తగలబెట్టారని ఆరోపించారు.

పోలీసుల బందోబస్తు తీవ్రం చేశారు.

జలంధర్ ప్రాంత పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్‌జనరల్ నేటిరాత్రి ఇళ్ళుతగలబడ్డ జరిగిన ఘటనపై విచారణ జరుపుతున్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం

(1వ పేజీ తరువాయి)

నిర్మించబడుతుందని ప్రకటించకపోతే, రాష్ట్ర ప్రభుత్వం, శాసనసభ్యులు రాజీనామా యిస్తారని తెలియచేస్తూ తీర్మానించడానికి శాసనసభ అత్యవసర సమావేశం యేర్పాటు చేసేందుకు, రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే రాష్ట్రశాసనసభ సమావేశం యేర్పాటు చేయ దానికితగు చర్యలు తీసుకోవాలని విశాఖ ఉక్కుఫ్యాక్టరీ కార్యావరణ సమితి కార్యవర్గం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఈ కార్యవర్గ సమావేశానికి శ్రీ తెన్నేటి అధ్యక్షత వహించారు.

శ్రీ తుమ్మెళ్ల గోవిందయ్య హెచ్చరిక

విజయవాడ, నవంబరు 5

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘ నాయకులు శ్రీ తుమ్మెళ్ళ గోవిందయ్యగారు ఉక్కుఫ్యాక్టరీ సమస్యపై యీక్రింది ప్రకటన చేశారు.

"శ్రీ అమృతరావు ప్రాయోపవేశదీక్షను విరమించి విశాఖలో ఉక్కుఫ్యాక్టరీకై ఆంధ్ర ప్రజలు సాగించిన మహోద్యమాన్నిగౌరవించేలా చేశారు. భారతప్రభుత్వం ఆంధ్రదేశాని అవమానపర్చింది. తీరని అన్యాయం చేసింది. ఆంధ్రప్రభుత్వం ఉక్కుఉద్యమాన్ని రక్షణ చేయడంలో విఫలంచింది.

ఈ పరిస్థితులలో నిస్పృహలో చెలగాట మాడవద్దని పాలకులను విజ్ఞప్తి చేస్తున్నాను. ముక్కోటి ఆంధ్రులు ఏకమై ఉక్కుఫ్యాక్టరీని సాధించుకోవాలి. ఉక్కు ఉద్యమాన్ని

సోషలిస్టు మానవుని సృజించిన సోవియట్ విప్లవానికి జేజేలు

మాస్కో విశ్వవిద్యాలయ భవనాలు. ఈ విశ్వవిద్యాలయం సోవియట్ యూనియన్‌లో ఉన్నత విద్యాసంస్థలలోకెల్లా ప్రాచీనమైనదీ, పెద్దదీ.

ఇందులో దేశంలోని అత్యంత ప్రతిభావంతులైన శాస్త్రవేత్తలు అధ్యాపకులుగా వున్నారు. వీరిలో 60 మంది ప్రభుత్వ బహుమతిని, ముగ్గురు నోబెల్ బహుమతిని, 22 మంది లెనిన్ బహుమతిని అందుకున్నారు.

విశ్వవిద్యాలయంలో 34,500 మంది విద్యార్థులు, పోస్టుగ్రాడ్యుయేట్లు వున్నారు. సోవియట్ యూనియన్‌తోపాటు ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికా, పశ్చిమ యూరప్ దేశాలకు చెందిన 2,400 మంది విద్యార్థులు చదువుకొంటున్నారు. ఈ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు అర్జించిన విజ్ఞానం శాస్త్రీయ సాంస్కృతికాది జాతీయార్థిక వ్యవస్థ విభాగాలన్నింటిలో వినియోగింపబడి సార్థకత పొందుతూ వున్నది.

ఆర్థిక స్వాతంత్ర్య సాధనకై సోవియట్ యూనియన్ జరిపిన మహత్తర పోరాటం

1920, 1930 దశకాలలో పెట్టుబడిదారీ ప్రపంచంచే చుట్టుముట్టబడిన అత్యంత క్లిష్టపరిస్థితులలో సోవియట్ ప్రజలు సంపూర్ణ ఆర్థిక, సాంకేతిక స్వాతంత్ర్యాన్ని సాధించారు. 1917 మహత్తర అక్టోబరు విప్లవం దేశానికి రాజకీయ స్వాతంత్ర్యాన్ని సాధించి, స్వతంత్రంగా అభివృద్ధి చెందేటందుకు మార్గాన్ని ఏర్పరచింది. చరిత్రలో మొట్టమొదటిసారిగా ఉత్పత్తిలో సోషలిస్టు పద్ధతులు అవలంబింపబడ్డాయి.

తమస్వీయ శ్రేయస్సునే కోరుకునే పాలక వర్గాలు, విదేశీ పారిశ్రామిక పేత్తలూ దేశపు సంపదలను తమ ఇష్టం వచ్చినట్లు దోచుకున్నారు. దేశపు భూభాగంలో 30 శాతం మాత్రమే భూతత్వశాస్త్ర రీత్యా సర్వేచేయబడింది.

ఒక దేశంలో సోషలిజం విజయం పొందడానికి అవకాశం వుందనే లెనిన్ ఉపదేశం అధారంగా దేశపు సంపూర్ణ సాంకేతిక ఆర్థిక స్వాతంత్ర్య సాధనకోసం కమ్యూనిస్టుపార్టీ ఒక విధానాన్ని రూపొందించింది. లెనిన్ నెలకొల్పిన లక్ష్యాలలో ఒకటి, సాధ్యమైనంతవరకు ప్రధాన ముడిపదార్థాలను, పారిశ్రామిక సరుకులను స్వదేశీ సారస సంపత్తులనుంచే పొందాలి. లెనిన్ నాయకత్వం క్రింద దేశంలోని పరిశ్రమలు, బ్యాంకులు (విదేశీ బ్యాంకులతోసహా) సహజ సంపదలూ జాతీయం చేయబడ్డాయి. జారు ప్రభుత్వం, తాత్కాలిక ప్రభుత్వం ఇవ్వవలసిన ఋణాలన్నీ రద్దుగావింపబడ్డాయి. విదేశవ్యాపారాన్నంతనీ ప్రభుత్వమే నిర్వహించాలనే సూత్రాన్ని అనుసరించి సోవియట్ ప్రభుత్వం విదేశాలతోనూతన వ్యాపార సంబంధాలను నెలకొల్పుకోనారంభించింది. ఈ కర్యల ఫలితంగా సోవియట్ ప్రభుత్వం ప్రపంచ సామ్రాజ్యవాదపు ఉన్మత్తదాడిని ఎదుర్కొనవలసి వచ్చింది.

సోవియట్ యూనియన్‌లో సోషలిజాన్ని నిర్మించడానికి లెనిన్ రూపొందించిన పథకంలో, దేశాన్ని పారిశ్రామికవంతం చేయడమనేది ఒక ముఖ్యమైన అంశం. దేశం స్వతంత్రంగా అభివృద్ధి చెందడానికి అది అవసరం, "భారీ పరిశ్రమలు లేనిదే మనం ఏ పరిశ్రమలు నిర్మించడాలము. భారీ పరిశ్రమ నెలకొల్పబడకపోతే స్వతంత్రదేశంగా మనం బ్రతుకజాలము" అనే లెనిన్ సూత్రాన్ని కమ్యూనిస్టుపార్టీ అనుసరించింది. విదేశీవ్యాపారము, విదేశీ ఋణాలు, సాంకేతిక సహాయమూ ప్రత్యేక సరుపాయాలు మొదలైనవి కూడా, యాజమాన్యాన్ని విచ్ఛిన్నం చేయడం కోసం పెట్టబడిదారి దేశాలు తమ చేతనయినంత చేశాయి, మాదేశానికి అమ్మే సరకులకు ప్రపంచ మార్కెటులోవున్న ధరలకంటె

వి. కస్యనెంకో

ఎక్కువ ధరలను కోరేవారు. కొన్ని సరకులకైతే 20 నుండి 60 శాతంవరకూ కూడ ధరలను పెంచేవారు. పాతబడిపోయిన యంత్రాలను యంత్ర పరికరాలను, కొత్తవని చెప్పి మాకు అంటగట్టజూచిన విదేశ కంపెనీలుకూడా కొన్ని వున్నాయి.

సామ్రాజ్యవాదులు తమ రాజకీయ భావాలను మాపై రుద్దడానికి వ్యాపారాన్ని వినియోగించుకొనవలసిన మా దేశంలో వ్యాపారం చేయడానికి దౌత్య సంబంధాలను నెలకొల్పుకోడానికి విప్లవానికి పూర్వపు అప్పులను తీర్చాలని షరతులు పెట్టనారంభించారు.

ప్రపంచ మార్కెట్‌లో ఏర్పడిన ఈ పరిస్థితిని తట్టుకోడానికి సోవియట్ ప్రభుత్వం ఎంతో ఆత్మనిగ్రహాన్ని, పట్టుదలను సామర్థ్యాన్ని ప్రదర్శించింది.

పెట్టుబడులను సమీకరించుకోడం అత్యంత క్లిష్టమైన సమస్యలలో ఒకటి. ఈ సమస్యను పరిష్కరించనిదే అంతర్జాతీయ పెట్టుబడిదారీ దాడినుంచి సోవియట్ రష్యా స్వాతంత్ర్యాన్ని కాపాడుకోడంగాని, దేశపు ఆర్థిక సాంస్కృతిక అభివృద్ధిని సాధించడం గాని సాధ్యంకాదు. కనెస్సే సమస్య ఎంతో చిక్కులతో కూడిన సమస్య అది ఎగుమతులమీద, బంగారాన్ని తవ్వితీయడం మీద ప్రజల వద్దవున్న బంగారాన్ని, రత్నాలను నేకట్టడంమీద ఆధారపడి వుంది. కమ్యూనిస్టు పార్టీ అనుసరించిన సరియైన విధానం మూలంగా, సోవియట్ యూనియన్ సకాలంలో విదేశీ బ్యాంకులలో తన లావా దేవీలను సరిచక్కదిద్దుకుంది. ఆ విధంగా అంతర్జాతీయ మార్కెట్‌లో తన పరువును,

(మిగతా 4 వ పేజీలో)



సోవియట్ యూనియన్‌లోని అనేక ప్రాంతాలలో ముఖ్యంగా మధ్య ఆసియా రిపబ్లిక్‌లలో కొత్త ఇర్రిగేషన్ ప్రాజెక్టులు. కాలువలు డాములు మొదలగునవి నిర్మింపబడుతున్నవి.

కజఖ్‌స్థాన్‌లో చూ నదిపై నిర్మింపబడిన చుమిస్కయా డాంపైన చూడనగును. ఇక్కడ నీరు రెండు కాల్వలద్వారా పంటపొలాల్లోకి ప్రవహిస్తుంది. అందులో ఒకటి కజఖ్‌స్థాన్‌లోని సమష్టి ప్రభుత్వ క్షేత్రాలకు, మరొకటి కిర్గీజియాలోని క్షేత్రాలకు నీరందిస్తుంది.

1971 నాటికల్లా సోవియట్ దేశంలో 840,000 మంది ప్రవీణులు

సోవియట్ దేశంలో 1917 - 1965 మధ్య 65 లక్షలమంది ఉన్నతవిద్యలో, ఒక కోటిమంది సెకండరీ విద్యలో శిక్షణ పొందారని 'ఎకనమిక్ గెజెట్' అనే పత్రిక తెలియజేస్తున్నది. సోవియట్ దేశంలో విద్యాభివృద్ధి గురించి కేంద్ర స్థితి వివరణ లెక్కల బోర్డు యీ వివరాలను తెలియజేసింది.

గత ఏడు సంవత్సరాల్లో సోవియట్ కళాశాలల్లో900,000మంది ఇంజనీర్లతో సహా 2,419,000 మంది ప్రవీణులు శిక్షణ పొందారు. గత సంవత్సరం 170,000 మంది ఇంజనీర్లూ, 1960లో 50,000 మంది ఇంజనీర్లూ శిక్షణ పొందారు.

యువకులు ఎలెక్ట్రానిక్స్‌లో, యాంత్రీకరణలో, యంత్ర నిర్మాణంలో, రేడియో ఇంజనీరింగులో, అర్థశాస్త్రంలో ఆసక్తిని చూపుతున్నారు.

ప్రస్తుత పంచవర్ష ప్రణాళికలో 70 లక్షలమంది ప్రవీణులకు శిక్షణ యివ్వబడుతూంది. అర్థశాస్త్రజ్ఞులకు శిక్షణ యివ్వడంవల్ల ప్రత్యేక శ్రద్ధ వహించబడుతున్నది. 1971 నాటికల్లా జాతీయార్థిక రంగం కోసం 34,000 మంది అర్థశాస్త్రజ్ఞులకు శిక్షణ యివ్వబడుతుంది. (టాస్)

సోవియట్ శాస్త్రీయ అకాడమీకిచెందిన జీవకణ పునరుద్ధరణ ప్రయోగ పరిశోధన శాలలో మేధో తరంగాలు నమోదుచేసే యంత్ర పరికరాలను అమరుస్తున్న పరిశోధకులు వై. ఫ్రెడ్, వి. సొబొలెవా, బి. నొవొదెర్జ్కినాలు.

వేతనాల నిర్ణయంలో సోవియట్ ట్రేడ్ యూనియన్‌ల పాత్ర

వేతనాలను, జీతాలను నిర్ణయించడంలోనూ, క్రమబద్ధం చేయడంలోనూ వేతనాల బోనసులు ఇచ్చే పద్ధతులను రూపొందించడంలోనూ, శ్రామిక చట్టాలను బచ్చితంగా అమలు జరిపేటట్లు అజమాయిషీ చేయడంలోనూ సోవియట్ ట్రేడ్‌యూనియనులు పాల్గొంటాయి. ఇది చాలా చిక్కులతోనూ, శ్రమతోనూ, కూడుకున్న పని. కార్మిక సంఘాల ప్రతినిధులూ, కార్మికవర్గ ప్రభుత్వానికీ మధ్య సమాధానపడజాలని వైరుధ్యాలేవీ వుండకపోయినప్పటికీ, సోవియట్

పావెల్ పెష్కొవ్

ట్రేడ్‌యూనియన్లు చాలా సమస్యలను చిక్కులను ఎదుర్కోవలసి వస్తుంది.

మరొక సంగతి కూడా చెప్పవలసి వుంది. అదేమంటే, వేతనాలూ జీతాలూ, ప్రజల నివాసాలలో ఒక భాగమే అవుతాయి. ఈ నివాసాలలో ప్రభుత్వ నిధులనుంచి పాఠశాలల కోసం, ఆసుపత్రుల వైద్యశాలల కోసం,కిండర్‌గార్డన్లకోసం విశ్రాంతి గృహాల కోసం నివాస గృహాల నిర్మాణం కోసం, ధనం ఖర్చుచేయబడుతుంది. ఈ నిధుల పరిణామాలను నిర్ణయించడంలో కూడా ట్రేడ్ యూనియన్లకు ప్రత్యక్షంగాను పరోక్షంగాను సంబంధం వుంటుంది.

వేతనాల నిర్ణయ విధానం

సోవియట్ యూనియన్‌లో వేతనాలను, జీతాలను నిర్ణయించే పద్ధతి సాధారణంగా

(మిగతా 4 వ పేజీలో)

సోవియట్ ఆర్థిక విధాన సంస్కరణల మూల సూత్రాలు

గత ఏప్రిల్ మాసంలో సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ 23 వ మహాసభచేత నిర్దేశించబడిన కొత్త పంచవర్ష ప్రణాళికను సోవియట్ దేశ అర్థశాస్త్ర వేత్తలూ; జాతీయార్థిక రంగంలో అన్ని శాఖల ప్రవీణులూ తుది మెరుగులు దిద్దుతున్నారు. ప్రణాళికను అమలు పర్చే సమయంలో సోవియట్ దేశం సోవియట్ ఆర్థిక వ్యవస్థను మెరుగుపర్చేందుకు ముఖ్యమైన ఆర్థిక సంస్కరణలను తీసుకొని వస్తుంది.

ఇప్పుడు ఉద్దేశింపబడుతున్న ఆర్థిక సంస్కరణలవల్ల ఆర్థిక స్వభావంలో ఎలాంటి మార్పులూ రాబోవని అందరికీ తెలిసిన విషయమే. సంస్కరణల తర్వాత కూడా ఆస్తి యావన్మంది ప్రజలదిగా వుంటుంది. ప్రణాళికా బద్ధంగా అది అభివృద్ధి అవుతూ వుంటుంది.

ప్లానింగ్ అత్యవసరం

ప్లానింగు, కేంద్రీకృత సూత్రాలు లేనిదే సోషలిస్టు ఆర్థికవ్యవస్థ వుండదు. ప్లానింగు వల్ల సోవియట్ దేశం కొద్దికాలంలో ఆర్థికంగా శక్తివంతమైన దేశం కావడమూ, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవడమూ, పెట్టుబడిదారీ ఆర్థికవ్యవస్థలో వుండే ఆర్థిక సంక్షోభాలు, నిరుద్యోగం దారిద్ర్యంలాంటి కీడులను నిర్మూలించడం సాధ్య మయిందని సోవియట్ దేశం అనుభవం తెలియజేస్తుంది. అందువల్ల ప్లానింగును వదలివేయడమంటే సోషలిజంవల్ల కలిగే లాభాలను వదలివేయడమన్నమాట.

అయినప్పటికీ, సోవియట్ ప్రవీణులు 20-30 సంవత్సరాల క్రితం చేసినట్టు ఆధునిక ఆర్థిక రంగాన్ని ఇప్పుడు ప్లానింగుచేసి అభివృద్ధి చేయడానికి వీలులేదని అభిప్రాయపడుతున్నారు. సోవియట్ ఆర్థిక రంగం ఇప్పుడు విభిన్న జటిల స్వరూపాన్ని అందుకొన్నది. అందువల్ల అత్యంత సమగ్రమైన ప్లానులో కూడా ఒకే ఒక కేంద్రంనుండి దానిని నడపడం అసంభవం ఆర్థిక సమస్యలను పరిష్కరించుకోవడం కోసం వివిధ యంత్రాగారాలకు మరింతగా స్వాతంత్ర్యం ఇవ్వడం అవసరం. ఈ మార్పును మనం ఒక విధమైన కేంద్రీకరణగా పిలువవచ్చు. కాని కొంతవరకు మాత్రమే ఖచ్చితముగా చెప్పాలంటే. యిప్రజా ఆస్తిగా వున్న యంత్రాగారాల మేనేజిమెంటులో వికేంద్రీకరణ. కాని మొత్తం మీద పరిశ్రమల అభివృద్ధికోసమే వినియోగించబడ్డాయి.

తక్కువ వ్యవధిలో సాంకేతిక, ఆర్థిక ప్రాతిపదికను నెలకొల్పడానికి,తగినన్ని పరికరాలను విదేశాలనుండి దిగుమతి చేసుకోడం, దేశీయ మార్కెట్టును అభివృద్ధి చేసుకోడం, అన్ని శాఖల శ్రామికప్రజల అందరినూ సోవియట్ ప్రభుత్వాన్ని, సోషలిస్టు ఆర్థిక వ్యవస్థను విజయవంతంగా అభివృద్ధి చేయడం అవసరం.

సోవియట్ ప్రభుత్వం అనుసరించిన శాంతియుత విదేశాంగ విధానం దేశ ప్రయోజనాలను గట్టిగా కాపాడింది. ఇతర దేశాలతో ఆర్థిక సంబంధాలను విస్తృతమొనర్చుకోడానికి సహాయపడింది.

విదేశీ వ్యాపారస్వీకరణ

సోవియట్ యూనియన్ సంపూర్ణ ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించడంలోనూ, దేశీయ పరిశ్రమలు త్వరితగతిని అభివృద్ధి చెందడానికి అవసరమైన పరిస్థితులను కల్పించడంలోనూ అత్యంత ముఖ్యమైన విషయం, విదేశీవ్యాపారాన్నంతనీ ప్రభుత్వమే చేపట్టడం. ఇది ఆర్థికంగా శక్తివంతమైన విదేశీ గుత్తవ్యాపారానుండి, అప్పుడే అభివృద్ధిచెందుతూన్న సోషలిస్టు ఆర్థికవ్యవస్థను కాపాడింది. దేశాన్ని పారిశ్రామికవంతం చేయడానికి అవసరమైన పెట్టుబడికి ఒక మూలాధారమైంది.

దేశాన్ని పారిశ్రామికవంతం చేస్తూన్నంత కాలమూ, పెట్టుబడులను ప్రోగుచేయడమనేది అత్యంత తీవ్రమైన సమస్యఅయింది. ఆధునిక యంత్రాంపరూపకల్పన చేసి,వాటిని తయారుచేయడానికీ, గని పరిశ్రమను లోహపరిశ్రమను నెలకొల్పడానికీ, జాతీయ ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించడానికీ బోలెడంత పెట్టుబడి కావలసివచ్చింది. సోవియట్ ప్రభుత్వానికి అప్పులిచ్చడానికి విదేశాలు నిరాకరించాయి. పారిశ్రామిక, వ్యావసాయక ఉత్పత్తిలో రిజర్వులను పీల్చివేసి విదేశీ వ్యాపారం, ఋణాలు మొదలగు వాటిద్వారా నిధులను సమకూర్చుకోడం, జాతీయ ఋణాలను ప్రోగుచేయడం అనేవాటి ద్వారా ఆ పెట్టుబడులను సమీకరించవలసి వచ్చింది.

ఈ సమస్యను పరిష్కరించడానికి ఎక్కువ సహాయం సోవియట్ రైతాంగం నుంచే వచ్చింది. ఆర్థిక వ్యవస్థను ఒకప్లాను ప్రకారం నిర్వహించడం మూలంగా యుద్ధానికి పూర్వం అయిదు సంవత్సరాలలో 9 వేల మంది పారిశ్రామిక సంస్థలను నెలకొల్పడం సాధ్యపడింది వాటి ఉత్పత్తి పెంచడము జాతీయ ఆర్థిక వ్యవస్థయొక్క అవసరాలను తీర్చగలిగింది.

పదవ [illegible] లోపల సోవియట్ ప్రభుత్వ

కేరళ యూనివర్శిటీలో రష్యన్ విద్యాభ్యాసం

తిరువనంతపురం, నవంబరు 2

రష్యన్‌భాషనుకూడా విశ్వవిద్యాలయంలో ప్రవేశ పెట్టాలనే అభిప్రాయాన్ని కేరళ విశ్వవిద్యాలయం వ్యక్తంచేసింది.

నాలవ ప్రణాళికలో యిందుకోసం 86,900 రూపాయలు కేటాయింపబడినదని, యూనివర్శిటీ గ్రాంట్స్ కమిటీ అంగీకారం కారకై ఎదురుచూస్తున్నామని విశ్వవిద్యాలయ సెనెట్ ఈరోజు తెలియజేసింది.

రష్యన్ బోధించే అధ్యాపకుని కొరకై ప్రయత్నించమని ఢిల్లీ సాంస్కృతిక సంఘాన్ని వీరు కోరారు.

సోవియట్ దేశంలో పత్రికల ప్రచారం

సోవియట్ దేశంలో నేడు ప్రతి తరవ 22 కోట్ల ప్రతులు అప్పుడప్పుడు 7,700 వార్తా పత్రికలూ, 4,000 మేగజైన్లూ ప్రచారంలో వున్నాయి. అనగా పదవగల వయస్సు వచ్చిన ప్రతి పౌరునికీ ఒకటి కంటే నాలుగవ పత్రికలు అందుతున్నాయన్న మాట. ప్రతి సోవియట్ పౌరుడికీ అనేక వార్తా పత్రికలు, మేగజైన్లూ లభిస్తున్నాయి. (టాస్)



(ప్రక్క ఫొటో)

కెమెరావో ప్రాంతంలోని పశ్చిమ సైబీరియన్ ఉక్కు కర్మాగారంలోని రోలింగ్ మిల్లునిర్మాణం.



చెస్‌గ్రాడ్‌లోని కళాఖండ ప్రదర్శనశాల హెర్మిటేజ్. ఇందులో కళాఖండాలు 20 లక్షలపైబడివున్నాయి. దీన్నిసందర్శించిన వారు రాతియుగంనుండి నేటివరకు గల మానవ సాంస్కృతిక చరిత్ర తెలుసుకోగలరు. ప్రాచీన సాంస్కృతిక చిహ్నాలు,ప్రాచ్య దేశాల ప్రజల సద్వినియోగాల కళాఖండాలు, పశ్చిమ యూరపు చిత్రాలు (లియొనార్డో దావిన్చీ టి. టి. యన్. రాఫెల్, రెంబ్రాన్ట్, పెంటాహో, వాన్‌డైక్, పిసెస్సో మొదలగువారి తైలచిత్రాలు) శిల్పాలు. రేఖా చిత్రాలు మొదలగు అపూర్వ కళాఖండాలు ఇందులో వున్నాయి. గింగాలీ. బాయువు, వంతం, వెంకి మొదలగువారిలో చేసిన వస్త్రపులు, ఆయువాలు, వాజేలు, మొదలగునవి వున్నాయి.

ప్రదేశం సుమారు 20 ఎకరాల ప్రజలు చూడగలిగేటు నంపర్చబడి వుంటాయి. పోలోలో కనుగొనబడిన దేవా వస్తువులగల హెర్మిటేజ్‌కు కళా విద్యా ప్రదర్శనశాల భవనం. దీని పొడవు అరకిలోమీటర్.

రేడియో

మంగళవారం నవంబరు 8
శక 1888 ★ కార్తీక 17

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం, సుప్రభాతం, ప్రసారవిశేషాలు; 6-10 భక్తిరంజని; 6-40 ఆం. వా; 6-45 సూక్తి ముక్తావళి; 6-50 బజారుధరలు; 6-55 విరామసంగీతం; 7-00 తె. వా; 7-15 ఎం. వి. రమణమూర్తి; 7-45 సంగీత శిక్షణ (జూనియర్లకు); 8-00 ఆం. వా; 8-15 హిం. వా; 8-30 వేణువు; 9-00 ప్రసార సమాప్తి.

11-45 హై. రిలే. 12-05 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికుల కార్యక్రమం; 1-00 వనితావాణి; 1-30 ఆం. వా; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 లలిత సంగీతం. పురాణ కాలక్షేపం; 6-00 ఆం. వా; 6-05 వాద్య బృందం; 6-15 ప్రాం. వా; 6-25 ముఖ్య ప్రకటనలు; 6-30 పంటసీమలు; 7-00 తె. వా; 7-15 దీక్ష; 7-30 హై. రిలే; 7-45 చిత్రతరంగిణి. సిల్మీసంగీతం; 8-00 ఉభయ సభలలోపరి; 8-15 రచయితలు - ప్రచురణ కర్తలు - ప్రసంగం; 8-30 రేడియో న్యూస్ రీల్. 8-55 ఈరోజు పార్లమెంటులో; 9-00 ఆం. వా; 9-15 వార్తలు; 9-20 విరామసంగీతం; 9-30 'సంపెంగలూ - సన్నజాజులు' 10-30 ఆం. వా; 10-35 జన గణ మన - సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం, కార్యక్రమ వివరణ; 6-10 భక్తిరంజని; 6-40 ఆం. వా; 6-45 సూక్తి ముక్తావళి; 6-50 వాద్య గోష్ఠి; 7-00 తె. వా; 7-15 వి. రిలే; 7-45 సుగంసంగీత్; 8-00 ఆం. వా; 8-15 హిం. వా; 8-30 వి. రిలే; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 ఉన్నత పాఠశాలకు; 12-05 ప్రసార సమాప్తి.

12-30 కార్మికులకు; 1-00 వి.రిలే; 1-30 ఆం. వా; 1-40 చిత్రపథి; 1-50 తె. వా; 2-00 వాతావరణ సూచన; 2-10 ఉ. వా; 2-20 జ్యోత్స్నా భోలే; 2-30 ఉన్నత పాఠశాలలకు; 2-50 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 వి. రిలే; 6-00 ఆం. వా; 6-05 ప్రాం. వా - ఉర్దూ; (హైద్రాబాద్ -కడపటి మాత్రమే) 6-15 ప్రాం. వా; 6-25 ముఖ్య ప్రకటనలు; 6-30 గ్రామస్థుల రేడియోగోష్ఠి; 7-00 తె. వా; 7-15 దీక్ష; 7-30 రేడియో వార్తావాహిని; 7-45 అభిప్రాయసామరస్యం-ప్రసంగం: 7-55 విరామ సంగీతం; 8-00 మీరు కోరిన పాటలు; 8-30 రేడియో న్యూస్ రీల్; 8-40 ఆంగ్లప్రసంగం: 8-50 విరామ సంగీతం; 8-55 ఈరోజు పార్లమెంటులో; 9-00 ఆం. వా; 9-15 ఉ. వా; 9-30 వి. రిలే; 10-30 ఆం. వా; 10-25 హిం. వా; 10-40 వాతావరణసూచన - జన గణ మన - ప్రసార సమాప్తి;

హైద్రాబాద్ - (బి)

కడప

393.3 మీ. (900 కిలో సై)

సాయంత్రం 5-30 నుండి రా॥ 11-10వరకు.
శనివారములు మాత్రము
(సా॥ 5-30 నుండి రాత్రి 11-10వరకు)

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5-30 నుండి రా॥ 11-10 వరకు

80.42 మీ. (3355 కిలో సై.)

[హైద్రాబాద్ మాత్రమే]

ఉదయం: 6-00 హై. ఎ. వలె; 7-45 ప్రసార సమాప్తి.

62.50 మీ (4800 కిలోసై)

8-00 హై. ఎ వలె; 9-00 సమాప్తి.

మధ్యాహ్నము: 11-45 హై. ఎ. వలె; 12-05 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

[హైద్రాబాద్ మాత్రమే]

12-30 హై. ఎ. వలె. 2-10 గానసుధ; 2-20 హై. ఎ. వలె; 2-50 ప్రసారసమాప్తి.

62.50 మీ. (4800 కిలో సై.)

సాయంత్రం: 5-30 హై. ఎ. వలె; 7-00 తె. వా; 7-15 హై.ఎ.వలె; 9-15 వార్తలు; 9-20 విరామ సంగీతం; 9-30 హై. ఎ. వలె; 10-40 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6-00 వందేమాతరం, మంగళ గానం; 6-40ఆం.వా; 6-45 సంగీతామృతం; 7-15 సంగీతసుధ; 7-30 ఎ. శ్రీనివాస రాఘవన్ 8-00 ఆం. వా; 8-15 సమాప్తి.

మధ్యాహ్నము: 11-55 ప్రాంతీయ శెయిదిగళ్; 1-00 పాశ్చాత్యసంగీతం; 1-30 ఆం. వా; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 ప్రసార సమాప్తి.

(5-30నుండి6-40వరకు 60.99 మీ.పైగూడా)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 ఆం.వా; 6-05 ప్రాంతీయ శెయిదిగళ్; 6-20 స్థానిక ప్రకటనలు - కార్యక్రమ వివరణ; 6-45 నాటిక-తమిళం; 7-00 తె. వా; 7-15 ఎడిక్ మారక నిలవకు స్వదేశీ మార్గం. ప్రసంగం; 7-35 భక్తిలహరి; 7-30 గీతమాలిక; 8-00 ఎ. సుబ్బారావల్లి, ఎ. కౌసల్య; 8-30 రేడియో న్యూస్ రీల్; 8-40 వాద్య సంగీతం; 9-00 ఆం. వా; 9-15 వార్తలు; 9-20 విరామ సంగీతం; 9-30 పాశ్చాత్య సంగీతం; 10-30 ఆం. వా; 10-35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్ ఓటమి తథ్యం

అవిశ్వాస తీర్మానంపై లోక్‌సభ చర్చలో శ్రీ హుమయూన్ కబీర్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబరు 8

వచ్చే సాధారణ ఎన్నికలలో కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్ ఓడిపోవడం తథ్యం. అలా కాంగ్రెస్ ఓడిపోయినపుడు, అక్కడ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే, పార్టీ కార్య విధానంలో, జోక్యంచేసికొని, రాష్ట్రపతి పరిపాలన రుద్దబోమని, కేంద్ర నాయకత్వం ఒక ప్రకటన యివ్వాలని, నేడు లోక్‌సభలో కేంద్ర మాజీమంత్రి శ్రీ హుమయూన్ కబీర్ నేడు డిమాండ్ చేశారు.

ఉన్నత పదవులలోవున్న ప్రభుత్వ నాయకత్వపు నైతికస్థాయి దిగజారిపోతున్నదని వారు అపనీతిని, లంచగొండి తనాన్ని పెంచి పోషిస్తున్నారు. అని ప్రభుత్వంపై ప్రతిపక్షము తెచ్చిన అవిశ్వాస తీర్మానంపై లోక్‌సభలో ప్రసంగిస్తూ, మాజీ కేంద్రమంత్రి శ్రీ హుమయూన్ కబీర్ ప్రసంగిస్తూ విమర్శించారు.

దేశంలో శాంతి భద్రతలు లేవు. అనేక ప్రాంతాలలో, భీతావహం కలుగుతున్నది. ఢిల్లీలో తన భరతోపాటు తన యింటివద్ద కూర్చొనివున్న ఒక స్త్రీని దొత్తుకు పోయారు. ఢిల్లీలో శాంతి భద్రతలు ఇలావున్నాయి అని అన్నారు.

ఇంతలో హోం మంత్రి నందా జోక్యం చేసుకొని, నేరస్తులను పట్టుకొన్నారని అన్నారు. తర్వాత హుమయూన్ కబీర్ ప్రసంగిస్తూ యిలాంటి సంఘటనలుజరగడమే విచారకరమైన విషయమని అన్నారు.

తర్వాత కృపలానీ ప్రసంగిస్తూ ఆంధ్ర, మహారాష్ట్ర, మైసూరు రాష్ట్రాలలో ఆందోళనలకు రాష్ట్ర ముఖ్యమంత్రులు, కాంగ్రెస్ నాయకులే కారణమని అన్నారు.

దేశంలో, గంధ్రగోళం సృష్టించడానికి, కాంగ్రెస్ కారణమని అన్నారు. ప్రతిపక్షాలను తిట్టిపోసేముందు కాంగ్రెస్ నాయకులు కాస్త ఆలోచించుకోవాలని అన్నారు. ప్రతిపక్షాలు యెన్ని సమస్యలు కల్పించినా, అది, దేశం నష్టపడిపోవడానికి ప్రయత్నించదనీ, దేశం అధ్వాన్నమైతే, దానికి కారణం ప్రభుత్వం అనుసరించే, అవినీతి, స్వార్థమే కారణమవుతుందని ఆయన అన్నారు.

మనీలాలో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు

మనీలా, నవంబరు 5

గతవారం అమెరికా వ్యతిరేక ప్రదర్శనలపై పోలీసులు జరిపిన పాశవిక దమన కాండను ఖండిస్తూ, సుమారు 1500 మంది విద్యార్థులు కాగడాలతోను, ప్లేకార్డులతోను మనీలా పట్టణంలోని ప్రధాన వీధులగుండా శాంతియుతంగా ప్రదర్శనలు చేశారు.

వియత్నాంలో యుద్ధ విస్తరణకు మనీలాలో సమావేశం జరుగుతుండగా అమెరికా అధ్యక్షుడు జాన్సన్, తదితర దేశాల ప్రతినిధులు బసచేసిన మనీలా హోటల్ ముందర అక్టోబరు 24 న అమెరికా అనుసరిస్తున్న వియత్నాం విధానానికి వ్యతిరేకంగా ప్రదర్శన జరిపినప్పుడు పోలీసులు తమను తీవ్రంగా హింసించారని విద్యార్థులు తెలియజేశారు.

పుష్పం కళాశాల విద్యార్థులచే రైళ్ళ అటకాయింపు

తంజావూరు, నవంబరు 4

తంజావూరు - పరియమ్మన్ కోయిల్ మధ్య ప్రయాణం చేసే విద్యార్థులు, వారు కళాశాలకు వెళ్ళి తిరిగి వచ్చుటకు వీలుగా రైళ్ళ వేళలు మార్చాలని డిమాండు చేస్తూ పూండీలోని పుష్పం కళాశాల విద్యార్థులు నిన్న ఉదయం ఒక రైలును నిలిపివేశారు.

ఈ సమాచారం అందిన వెంటనే పోలీసు దళం ఆ స్థలానికి హుటాహుటిన వెళ్ళింది. రైలు మరియమ్మన్ కోయిల్‌స్టేషను చేరింది. వారి సమస్యల్ని రైల్వే జనరల్ మేనేజరు పరిశీలించేవరకు వేచియుండమని కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

తంజావూరు స్టేషను మాస్టరు తదితర అధికారులు నిన్న ప్రిన్సిపాల్‌తోను విద్యార్థి ప్రతినిధులతోను వారి సమస్యలపై చర్చించారు.

బుధవారంనాడు విద్యార్థులు త్రివేంద్రం ఫాస్టుపాసింజర్ ఆగని స్టేషనులో కూడ ఆపాలని అడ్డగింది నిలిపివేశారని అక్కడ నాలుగుగంటలపాటు ఆలస్యం అనంతరం రైలు బయలుదేరిందని వార్తలందుతున్నవి.

మద్రాసు - విల్లుపురంల మధ్య రైళ్ళ ప్రయాణాల పునరుద్ధరణ

మద్రాసు, నవంబరు 4

తుఫానుకారణంగా మద్రాసు-విల్లుపురంల మధ్య ఆగిపోయిన రైళ్ళ రాకపోకలు గత రాత్రి తిరిగి ప్రారంభమయ్యాయి.

రైళ్ళ రాకపోకలు పునరుద్ధరింపబడిన తరువాత మొట్టమొదట ఎగ్మూర్ నుండి మద్రాసు పార్కుల్ పానింజకు వెళ్ళనది.

రైళ్లను జాగ్రత్తగా నడపవలసిన కారణంగా ఇక్కడ రేపు ఉదయం రావలసిన బస్సు ఆలస్యంగావస్తాయని ఎంచబడుతుంది.

హనోయ్ పైకి వెళ్ళిన ఒక అమెరికా గస్తీ విమానం కూల్చివేయ బడిందని నవ చైనా వార్తాసంస్థ ప్రకటించింది.

హనోయ్‌కి గస్తీకి వెళ్ళిన రెండు విమానాల్లో ఇది ఒకటని కూడా పేర్కొన్నది.

ఇండోనీషియాలో కమ్యూనిస్టు నాయకునికి ఉరి శిక్ష

సింగపూర్, నవంబరు 4

ఉత్తర సుమత్రాలోని, యింకొక ఇండోనీషియా కమ్యూనిస్టు నాయకుడు, ఇండోనీషియా కమ్యూనిస్టుపార్టీ ఉత్తరసుమత్రా కాబు మాజీ ప్రధాన కార్యదర్శి జలాలుద్దీన్ యూనస్ నుమాషియాసుకు మెడాన్‌లో ఉరిశిక్షవేశారని, జకార్తారేడియో ప్రకటించింది. ఆ రేడియోను, యిక్కడ మానీటర్ చేశారు గత సంవత్సరం విఫల తిరుగుబాటులో పాల్గొన్నారని ఆరోపిస్తూ యీశిక్ష విధించారు. ఇంతవరకు 6 గురు ఇండోనీషియా కమ్యూనిస్టు నాయకులకు ఉరిశిక్ష విధించారు.

ఉత్తర వియత్నాంపై యుద్ధం

కొనసాగిస్తామని ఆవ్రెల్ హారిమన్ ప్రకటన

పారిస్, నవంబరు 8

ఉత్తర వియత్నాం ప్రభుత్వం తమతో ఒప్పందం చేసుకోవడంవలనదని గుర్తించే దాకా వియత్నాంలో యుద్ధం కొనసాగుతూనే వుంటుందని జాన్సన్ సంచార రాయబారి ఆవ్రెల్ హారిమన్ నే డిక్కడ చెప్పారు.

ఉత్తర వియత్నాంపై బందయాత్ర జరపాలనీ, యుద్ధాన్ని విస్తరింప చేయాలనీ అమెరికా ఉద్దేశం కాదని చెప్పుచున్నారు.

దక్షిణ వియత్నాంలో కోటి 50 లక్షల ప్రజలు బయటివారు కలగజేసుకోకుండా తమ భవిష్యత్తును నిర్ణయించుకునేందుకు వీలుగా పరిస్థితి సృష్టించడమే అమెరికా లక్ష్యమని చెప్పుకున్నారు.

ఫ్రెంచి విదేశాంగమంత్రి మూర్వి ల్లీ ని కలుసుకున్న తర్వాత హారిమన్ పై ప్రకటన చేశారు.

అమెరికా ఆసియా దేశంకాని, బరోపా దేశం కాదని తమది పసిఫిక్ దేశమని అమెరికా అధ్యక్షుడు జాన్సన్ చెప్పినట్లు హారిమన్ నౌకాకాగోష్టిలో చెప్పారు.

ప్రైవేటు ఆస్తులస్వాస్తి

చైనా సాంస్కృతిక విప్లవ ధ్యేయమని వివరణ

హాంకాంగ్, నవంబరు 8

ప్రైయివేట్ ఆస్తులకు స్వస్తి చెప్పడం చైనాలో కొనసాగుతున్న సాంస్కృతిక విప్లవ ప్రధానాశయాలలో ఒకటి అని నేటి రాత్రి పెకింగ్ రేడియో తెలియ జేసింది.

"లిబరేషన్ ఆర్మీ" అనే దినపత్రిక సంపాదకీయాన్ని పెకింగు రేడియో ఉటంకించింది. అది రక్షణమంత్రి లిన్ పియావో పత్రిక.

ప్రైవేటు యాజమాన్య పద్ధతి పాత పద్ధతుల్లో అత్యంత ప్రధానమైనదనీ, దాన్ని తుడిచి పెట్టాలనీ తెలియజేసింది.

వైద్య కళాశాలల్లో సీటు రిజర్వేషన్ వివాదం

సుప్రీంకోర్టుకు అప్పీలుకు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

హైద్రాబాద్, నవంబరు 2

వైద్య కళాశాలల్లో సీట్ల రిజర్వేషన్ కేటాయింపులకు వ్యతిరేకంగా హైకోర్టు యిచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీలు చేయుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

ఈరోజు ఇక్కడ జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు.

ఎడ్యుకేషన్ కమిషన్ చేసినసిఫార్సులను మంత్రివర్గం పరిశీలనలోనికి తీసుకొని విద్యాస్థాయిని పెంచుటకు సంబంధించిన వాటిని అంగీకరించింది.

వియత్నాంపట్ల క్యూబా సంఘీభావం

క్యూబా అధ్యక్షుడు డార్టికోస్ ప్రకటన

హవానా, నవంబరు 8

"వియత్నాం ప్రజలకు విజయంకావాలని, తాను విశ్వసించుచున్నటు క్యూబాఅధ్యక్షులు ఆస్వాల్డో డార్టికోస్ హనోయ్‌నుండి మాస్కోవెడుతూ చెప్పినట్లు ఉత్తర వియత్నాం వార్తా సంస్థ నేడు తెలియజేసింది.

ఉత్తర వియత్నాం పర్యటించిన క్యూబా ప్రభుత్వకమ్యూనిస్టుపార్టీల ప్రతినిధి వర్గానికి డార్టికోస్ నాయకత్వం వహించారు. వారు గత మంగళవారం వియత్నాం పర్యటనను ముగించుకుని, మాస్కో వెళ్ళారు.

వియత్నాం ప్రజాపోరాటానికి "క్యూబా ప్రజల సంఘీభావం, సహకారం ఎల్లప్పుడూ వుంటుందని" డార్టికోస్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

సోవియట్ శిబిరంలోను, ప్రపంచ ప్రజలలోను "వియత్నాం ప్రజల విజయంపట్ల" విశ్వాసం పెంపొందాలనీ, "నైతిక, సమ్మిళిత బలంద్వారానే" విజయం సిద్ధిస్తుందని చెప్పారు.

లంచించే విధానం ముఖ్యమనీ గతంలో కాంగ్రెసు ఆమోదించిన తీర్మానాలలో కూడా ఆ పదం ఉపయోగింపబడిందనీ ఆయన చెప్పారు.

ప్రపంచంలోని సముద్రాలలో, పర్యావరణ విజ్ఞానాన్ని అభివృద్ధి చేయడానికిగాను సంబంధించిన విజ్ఞానాన్ని సమీకరించాలని, ఐ. రా. స. లోని, 18 దేశాలు, జరిగిన అభివృద్ధి కమిటీలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి.

మూలసూత్రాలు

(3 వ పేజీ తరువాయి)

రించుకునేది యేమీ వుండదు. సోవియట్ రాజ్యనిర్మాత అయిన లెనిన్, శ్రామిక ప్రజల భౌతిక అవసరాలను నిరంతరం పెంపొందజేయవలసిన ఆవశ్యకతను గురించి పేర్కొన్నారు. ఆయన అనుజ్ఞలు యెల్లప్పుడూ అనుసరింప బడుతున్నాయి. లాభాలు, అప్పులు, దరలు, బోనస్‌లులాంటి ప్రోత్సాహాలు సోవియట్‌దేశంలో గతంలో కూడా ఉపయోగింప బడ్డాయి. కాని యంత్రాగారాల యొక్క ఆర్థిక కార్యకలాపాలు వివిధమైన ప్లాను సూచికల చేత నిబంధం చేయబడు తుండడంవల్ల యీ ఆర్థిక ప్రోత్సాహాలు సంపూర్ణంగా ఉపయోగించుకొనబడ లేవు. లాభాన్తో అధిక భాగాన్ని ఉత్పత్తికి, కార్మికుల సంక్షేమానికి వినియోగించే పద్ధతులతో సహా, ఇతర ఆర్థిక హక్కులు కూడా ప్రస్తుతం విస్తృతం చేయబడు తున్నాయి.

ఒక యంత్రాగారం శ్రామిక ప్రజలందరి సమిష్టి సంస్థ వారింకా బాగా పనిచేసి సమాజానికి కావలసిన వస్తువులు యింకా యెక్కువగా ఉత్పత్తి చేస్తే వారి ఆదాయాలు ఇంకా పెరుగుతాయి. భౌతిక ప్రోత్సాహాన్నివ్వడమనేది. మూలసూత్రం, అందువల్ల సంస్కరణల్లో ఉద్దేశింపబడుతున్న భౌతిక ప్రోత్సాహం పాత దేనుకు అధికం చేయడం సోవియట్ ఆర్థిక వేదిక సూత్రాల నుండి దారి తప్పుటకాదు. పైగా వాటిని యింకా అభివృద్ధి చేయడం అవుతుంది.

లాభాల సామరస్యం

సంస్కరణల యొక్క ముఖ్య కర్తవ్యాలలో ఒకటి యేమిటంటే. కొత్త పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రయోజనాలకూ, యంత్రాగారాల ప్రయోజనాలకు మధ్య సామరస్యత చేకూర్చడం. మొత్తం దేశం యొక్క ప్లాను విజ్ఞానశాస్త్రం, ఇంజనీరింగుల అభివృద్ధి ధోరణులనూ, భవిష్యత్తుకు కావలసిన ముఖ్యమయిన డిమాండులనూ నిర్ణయిస్తుండగా, వివిధ యంత్రాగారాలు అటువంటి ప్లానును పూర్తిచేయడంలో, ఉత్పత్తి మరింత బాగా వ్యక్తీకరించడములో భౌతికాన్ని కలిగివుంటాయి. ప్లానులాభాలు ఒకదానికి మరొకటి విరుద్ధంగా కాక పోహదకారులుగా వుంటాయి. యంత్రాగారాలను సమర్థవంతంగా పని చేసేటట్లు చేయగలిగితే ప్లానుకు లాభం కలుగుతుంది. అంతేగాక భౌతిక ప్రోత్సాహం ప్లాను లక్ష్యాలను గుణాత్మకంగా పూర్తి చేయడానికి ఒక గ్యారంటీగా వుంటుంది.

సోవియట్ దేశ కొత్త ఆర్థిక సంస్కరణలు సోవియట్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన సూత్రాలను అభివృద్ధి చేయడంలో, సోవియట్ సమాజం జాతీయార్థిక రంగాన్ని వేగంగా అభివృద్ధి చేయడానికి, సోవియట్ ప్రజల జీవన ప్రమాణాలను పెంపొంద జేయడానికి దోహదం చేస్తాయి.

ఇద్దరు దక్షిణకొరియా కెప్టెన్ల వధ

సియోల్, నవంబరు 3

ఉత్తర కొరియా సైనికులకుదక్షిణకొరియా సైనికు రెండవసారి జరిగిన సరిహద్దు వివాదంలో యిద్దరు దక్షిణకొరియా సైనిక కెప్టెన్లు మరణించారని సియోల్ సైనిక కార్యాలయం నేడిక్కడ ప్రకటించింది.

అంతకుముందు బసాన గస్తీ దళానికి చెందిన ఎనిమిదిమంది దళాన్ని ఒక గస్తీ కేంద్రంపై దాడిచేసి ఉత్తర కొరియా సైనికులు చంపివేశారని 17 సంవత్సరాల వయస్సుగల యువకుడు ఒకడు తెలియజేసినట్లు ఆరోపించాడు. జాన్సన్ దక్షిణ కొరియా ముఖ్యపట్టణానికి తన పర్యటనను రద్దుచేసుకున్న సందర్భంగా, నిస్సైనిక మండలంలో పై కాల్పులు జరిగినట్లుకూడా తెలియజేసింది. నట్లు ఆరోపించారు.

నోబెల్ బహుమతులు

స్టాక్‌హోమ్, నవంబరు 3

భౌతిక, రసాయనిక శాస్త్రాల్లో ఒక ఫ్రెంచి, ఒక అమెరికన్ ప్రొఫెసర్లు 1966లో నోబెల్ బహుమతులు పొందారు.

పారిస్‌కు చెందిన ప్రొఫెసర్ ఆల్ఫ్రెడ్ కాస్టలర్ తన పరిశోధనలద్వారా ఆటమ్స్‌లో కనుగొనిన అభివృద్ధికిగాను రాయల్‌స్వీడిష్ అకాడమీ భౌతికశాస్త్రంలో అవార్డును బహూకరించింది.

చికాగో విశ్వవిద్యాలయానికి చెందిన అమెరికన్ ప్రొఫెసర్ రాబర్ట్ యస్. ముల్లికెన్‌కు రాసాయనిక శాస్త్రంలో అవార్డును బహూకరించారు.

మాల్‌క్యూలార్ ఆర్బిటర్ పద్ధతిద్వారా మాల్‌క్యూల్స్‌ఎలక్ట్రానిక్ నిర్మాణంలోజరిగిన పునాది పరిశోధనలకు అతను గౌరవింపబడ్డాడు.

భద్రతాసంఘం ఎన్నికలు

ఐ. రా. స, నవంబరు 4

ఐ. రా. స. భద్రతాసంఘ ఎన్నికలు నవంబరు 11 న జరానలో జరుగనున్నవని తెలుస్తున్నది.

నిర్ణయించిన ప్రకారం ఈ ఎన్నికలు అక్టోబరు 31 న జరుగవలసి వుంది.

పాలస్తీనా సమస్యపై భద్రతా సంఘ చర్చలలో తాము కూడా పాల్గొంటామని అరబ్ ప్రతినిధుల కోరికపై ఈ వాయిదా వేయబడిందని అసెంబ్లీ అధ్యక్షుశ్రీపార్థసారథి తెల్పారు.

కౌలాలంపూర్, నవంబరు 3

మలేషియా పైనికాధికారులకు జరార్తాలోని సైనిక కళాశాలలో శిక్షణ యివ్వడానికి ఇండోనీషియా సంసిద్ధత తెలియజేసింది.

పైకళాశాల కమాండుమెంటు మేజర్ జనరల్ సుహర్తో మలేషియాలో రెండవరోజు పాటు జరుపుతున్న పర్యటన సందర్భంగా పై విషయం తెలియజేశారు.

ప్రపంచ ప్రజల దృష్టిలో అమెరికా వేర్పాటు

జాన్సన్ పర్యటనతో మరింతగా స్పష్టమైందని ఉత్తర వియత్నాం ప్రకటన

టోక్యో, నవంబరు 8

అమెరికా అధ్యక్షుడు జాన్సన్ జరిపిన పసిఫిక్ ప్రాంత దేశాలపర్యటన శాంతిపేరుతో జరిపిన కపటనాటకంతప్ప మరేమీకాదనీ, గతంలో అమెరికా అధ్యక్షుడు జరిపిన విదేశ పర్యటనలలో యింత అపఖ్యాతిపాలైన పర్యటన మరొకటి లేదనీ ఉత్తర వియత్నాం నేడొక ప్రకటనలో అందించింది.

వియత్నాంపై అమెరికా కొనసాగిస్తున్న దుర్మార్గమైన యుద్ధంలో అమెరికా ఒంటరిగా లేదని చెప్పుకోవడం కోసం, తాను పర్యటన జరిపిన దేశాల్లోతనకేబుజంబొడ్డుతాత్కాలాలను ప్రకటించడానికి జాన్సన్ తన పర్యటనను వినియోగించుకోవాలని ప్రయత్నించాడని ఉత్తర వియత్నాం అధికార వార్తా పత్రిక నాట్‌దాక్ వ్రాసింది.

"కాని పలితాలు అందుకు పూర్తి విరుద్ధంగా వున్నాయి. అతేశాల్లో జాన్సన్ పర్యటన, అమెరికా కీలుబొమ్మ రాజ్యాలుజాన్సన్‌కి ఇచ్చిన స్వాగతం వల్ల అమెరికావట్ల అవి ప్రదర్శించే లొంగుబాటు మరింతగా బహిర్గతమైంది.

"జాన్సన్ దక్షిణ వియత్నాంలో అమెరికా కీలుబొమ్మ నాయకుడు కాక్కి (దక్షిణ కొరియాలో, అమెరికా కీలుబొమ్మ నాయకుడు చంగ్ హెచ్కార్ పిలిప్పైన్స్‌లో అమెరికా కీలుబొమ్మ నాయకుడు మార్కోస్ లను సందర్శించడంతో, ప్రపంచ ప్రజల దృష్టిలో అమెరికా మరింతగా వేరు పడిపోయింది."

ఆరిక పోరాటం

(3 వ పేజీ తరువాయి)

సుస్థిరతను నిలబెట్టుకో గల్గింది.

సాంకేతిక సిబ్బందిని తర్ఫీదు చేసే సమస్య

సోవియట్‌ని నిర్మించడానికి ఒక ముఖ్యమైన షరతు, దేశాన్ని పారిశ్రామికవంతం చేసే కార్యక్రమాన్ని అమలు జరుపగల సాంకేతిక సిబ్బందిని, దేశానికి సంపూర్ణ సాంకేతిక ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించటానికి కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించిన కార్యక్రమాన్ని అవరణలో పెట్టగల సిబ్బందిని తర్ఫీదు చేసుడం. దేశం నలుమూలలకు వారిని పంపడం. ఆర్థిక వ్యవస్థ త్వరితగతిని అభివృద్ధి చెందుకూడుడం. ఆధునిక యంత్ర పరికరాలను, సాంకేతిక పద్ధతులను ప్రవేశపెట్టడం, విదేశాలనుండి దిగుమతిచేసుకొనే సరకులకు బదులు స్వదేశీ సరకులనే ఉత్పత్తిచేయడం మూలంగా ఎక్కువ నేర్పుడులైన కార్మికులకూ, ఇంజనీర్లకూ, సాంకేతిక నిపుణులకూ, డిజైనర్లకూ. ఆర్థిక వేత్తలకూ, గిరాకీ ఎక్కువ అయింది. అందుకుగాను ఎక్కువ సిబ్బందిని తర్ఫీదు చేయడానికి అత్యవసర పద్ధతులు తీసుకొనబడ్డాయి. 1940 నాటికల్లా సోవియట్ పరిశ్రమలలో 33 లక్షల నిపుణులైన కార్మికులు, 9 లక్షల 32 వేలమంది ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు.

విదేశాలనుంచి కూడా నిపుణులను ఆహ్వానించాము. అనేక పారిశ్రామిక సంస్థల నిర్మాణంలో వారు పాల్గొన్నారు.

పోషణిస్తు ఉత్పత్తి సంబంధాలు. శ్రామిక ప్రజల శక్తియు, సాంకేతిక సృజనాత్మక శక్తిని పెంపొందింప జేయడానికి అపూర్వమైన అవకాశాన్ని కలిగించాయి. విదేశాల నుండి దిగుమతి చేసుకునే సరకులకు బదులు దేశంలోని వాటిని తయారుచేసుకునే వేలకొలదిపద్ధతులను కార్మికులూ, ఇంజనీర్లూ ప్రతిపాదించారు. అనేక సాంకేతిక విధానాలను మెరుగుపర్చారు. కొరతగా వున్న అనేక సరుకులను ఎక్కువగా తయారు చేశారు. సోవియట్ దేశాన్ని పారిశ్రామికవంతం చేయడానికి చాలా ప్రాముఖ్యతగల విషయం.

కమ్యూనిస్టుపార్టీ గావించిన నిర్మాణాత్మక కృషి, సోవియట్ ప్రజలు ప్రదర్శించిన ఉత్సాహం, శ్రామికులు నెరవేర్చిన పోరాటిత కార్యాలు లేకుండా వుంటే ఇదంతా సాధ్యమయేది కాదు.

మూడు సంవత్సర ప్రణాళికలను పూర్తి చేసేనాటికి (1929-41) సోవియట్ యూనియన్ ఒక శక్తివంతమైన పారిశ్రామిక దేశం అయింది. పెట్టుబడిదారీ దేశాలనుండి సంపూర్ణ ఆర్థికస్వాతంత్ర్యాన్ని సాధించింది. దాని రక్షణశక్తి అపారంగా అభివృద్ధి చెందింది. సోవియట్ యూనియన్‌ను పారిశ్రామిక వంతం చేయడమనేదికార్మికవర్గమూ దేశప్రజలు యావన్మందీ కలిసి సాధించిన ఒక అద్భుత ఘనకార్యం. ఎందుచేతనంటే అందుకోసం వారు శక్తివంచన లేకుండా పనిచేశారు. వెనుకబడివున్న తమ దేశాన్ని ఉన్నత స్థాయికి తీసుకువచ్చడం కోసం చైతన్యంతో అనేక త్యాగాలను చేశారు. 19సంవత్సరాలలోపునే సోవియట్ ప్రజలు అద్భుతమైన ఆర్థిక ప్రాతిపదికను నెలకొల్పారు. 1929 లో ప్రపంచపుపారిశ్రామిక ఉత్పత్తిలోసోవియట్ యూనియన్ ఉత్పత్తిచేసినది 3.1 శాతంగా మాత్రమే వుంది.(అప్పటికిఅమెరికన్ఉత్పత్తి ప్రపంచపు ఉత్పత్తిలో 46.1శాతంగావుండేది) 10 సంవత్సరాల తర్వాత సోవియట్ ఉత్పత్తి ప్రపంచ పారిశ్రామిక ఉత్పత్తిలో 13.7 శాతం అయింది. (అమెరికన్ ఉత్పత్తి అందులో 47.1 శాతానికి తగ్గింది.)

సోషలిస్టు విధానం నేర్పిన మహత్తరానుభవం

సోవియట్ యూనియన్‌యొక్క చారిత్రక అనుభవం తెల్పుతున్నదేమంటే, సోషలిజం క్రింద, చిన్న, పెద్ద జాతులన్నీ కూడ తరతరాలుగా వున్న తమ అలసత్వాన్ని వదలి నడక అత్యల్పకాలంలోనే తొలగించుకోగలుగాయి. దీనికి భిన్నంగా పెట్టుబడిదారీ విధానం క్రింద నుండే ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలు, అసమానత్వానికీ, ఒక జాతి ప్రజలపై మరియొకజాతి ప్రజలు పెత్తనం చేయడానికీ దారితీస్తాయి. సోషలిజం, జాతుల మధ్య చారిత్రకంగా వచ్చిన ఆర్థిక సాంస్కృతిక వ్యత్యాసాలను తొలగిస్తుంది. ప్రతి జాతికీ సమాన హక్కులను ఇస్తుంది. ప్రతి జాతీ, సాంఘికంగానూ, ఆర్థికంగానూ, సాంకేతికంగానూ, విజ్ఞానశాస్త్ర రంగంలోనూ మరింత అభివృద్ధిచెందడానికి సహాయపడుతుంది.

సోషలిజాన్ని నిర్మించడంలో బ్రహ్మాండమైన ప్రగతిని సాధించడం మూలంగానే సోవియట్ ప్రజలు మహత్తర దేశ రక్షణ యుద్ధంలో అత్యంత కఠినమైన పరీక్షలను నిబద్ధతగల్గారు, తమ స్వేచ్ఛను స్వాతంత్ర్యాన్ని కాపాడుకోగల్గారు. యూరప్‌లోను, ఆసియాలోనూ చాలా దేశాల విముక్తికి సహాయపడ్డారు. (నావోస్తీ వార్తా సంస్థ)

లూధియానాలో విద్యార్థులపై బాష్పవాయు ప్రయోగం

లూధియానా, నవంబరు 4

దీపక్ సినిమా

తెలుగుజాతిగౌరవం నిలపాలని విద్యార్థులశంఖారవం

రాష్ట్ర ప్రభుత్వమూ, కేంద్రంలోని ఆంధ్ర మంత్రులూ రాజీనామా చేయాలని ప్రజావాణి

ఉక్కుఫ్యాక్టరీకై ప్రభుత్వ కార్యాలయాలవద్ద శాంతియుత పికెటింగ్ సాగించాలని రాజమండ్రి అఖిలపక్ష కమిటీ నిర్ణయం

విజయవాడ, నవంబర్ 5

తెలుగుజాతి పట్ల కేంద్ర ప్రభుత్వం జరిపిన నమ్మక ద్రోహం పట్ల ఆగ్రహావేశాలతో పలుచోట్ల విద్యార్థి లోకం తిరిగి ఆందోళనా పోరాటాలకు సన్నద్ధ మౌతున్నది. విశాఖ, వరంగల్, కాకినాడ, రాజమండ్రి, తణుకు, ఇతర ప్రాంతాలలో విద్యార్థులు లక్ష్య సాధనకొరకు నిరాహార దీక్షలు, సమ్మెలు, ఆందోళనలు కొనసాగించాలని నిశ్చయించారు.

ఆంధ్ర ప్రభుత్వం, కేంద్రంలోని ఆంధ్ర మంత్రులు వెన్వెంటనే రాజీనామా చేయాలనే కోర్కె నేడు సర్వత్రా వ్యక్త మౌతున్నది.

కరీంనగర్ జిల్లా జగత్యాలలో నిన్న జరిగిన పోలీసు కాల్పులలో మరణించిన వ్యక్తి డిప్యూటీ సర్వేయర్ అని ఇక్కడకు వార్త మానం చేరింది.

కాకినాడ, సీలేరు, వరంగల్లులలో పరిస్థితి మహా తీవ్రంగా వున్నట్లు ఇక్కడకు వార్తలందాయి.

హైద్రాబాద్ నుంచి రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలోని పోలీసుబలగాలకు 'సర్వసన్నద్ధంగా వుండాలని' హెచ్చరికలు వెళ్ళినట్టు తెలుస్తున్నది.

కడపలో నలుగురు విద్యార్థులు, తిరుపతి, నెల్లూరులలో విద్యార్థులు తమ నిరాహార దీక్షను నేరుకూడా కొనసాగించారు.

'యం. యల్. ఏలు, యం. పి. లు రాజీనామాచేయాలి'

భీమవరం విద్యార్థుల ఊరేగింపులో నినాదం

భీమవరం, నవంబరు 5

'ముఖ్య మంత్రి బ్రహ్మానందరెడ్డి - రాజీనామా చేయాలి, ఆత్మగౌరవంగల యం. యల్. ఏలు, యం. పి. లు అందరూ రాజీనామా లివ్వాలి' 'కేంద్రంలోని ఆంధ్ర మంత్రులు రాజీనామాలివ్వా' లని నినాదాలిస్తూ పట్టణంలోని విద్యార్థులు నేడిక్కడ పెద్ద ఊరేగింపు జరిపారు.

విద్యార్థులు ప్రణాళికామంత్రి శ్రీ అశోక్ మెహతా దిష్టిబొమ్మను ఊరేగించి, దాదాపు 6 వేల మంది ప్రజల సమక్షంలో దహనం చేశారు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి యెగనాం పెడుతూ, ఆంధ్ర ప్రజలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ నాయకులు కుట్ర పన్నటం పట్ల పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలు ఆగ్రహావేశాన్ని వ్యక్తంచేస్తున్నారు.

శ్రీయుతులు సాయిబాబా, ఆదిమూర్తి పి. వి, విఠల్‌రావు, సుబ్బారావు అనే విద్యార్థులు నేడు నిరాహారదీక్ష ప్రారంభించారు.

విద్యార్థులు జట్లు జట్లుగా బయలుదేరి కేంద్రం చేస్తున్న అన్యాయాన్ని ఆక్రమాన్ని వివరిస్తూ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సాధనకు ఉద్యమాన్ని ఉధృతం చేయవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ, ప్రజలను కార్యాచరణకు సన్నద్ధుల చేస్తున్నారు.

నేడిక్కడ న్యాయవాద సంఘ సభ్యులు సమావేశమై, విశాఖలో ఉక్కుఫ్యాక్టరీని నెలకొల్పాలని, కానన సభ్యులు, పార్లమెంటు సభ్యులు ఈ సమస్యపై రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

గుంటూరులో లాఠీచార్జికి గురై మరణించిన యువకుడు

గుంటూరులో అక్టోబరు 31 వ తేదీన పోలీసులు జరిపిన లాఠీచార్జిలో గాయపడిన రమణారావు అనే యువకుడు ఈ నెల 3 వ తేదీరాత్రి జనరల్ ఆస్పత్రిలో మరణించాడు. గాయపడిన యువకుని ప్రకృతి స్థితినిగురించి ఆస్పత్రి అధికారులు ఎటువంటి ప్రకటనచేయక, ఆ యువకుడు మరణించిన తదనంతరం నల్లపతేదీ పోస్టుమార్టమ్‌చేసి, ఈ విషయాన్ని బయటపెట్టారు.

కాకినాడ విద్యార్థుల నిరవధిక పోరాటం

కాకినాడ, నవంబరు 5

కాకినాడలో విద్యార్థుల సమ్మె, ఆందోళన, నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి.

నేడు మచ్చి బజ్జురవాణా బంద్ అయింది, ఎక్కడ బస్సులు అక్కడే నిలిచిపోయాయి, బవన ఉక్కు ఫ్యాక్టరీపై కేంద్రప్రభుత్వం జారీచేసిన ప్రకటన ఇక్కడ అన్ని వర్గాలను తీవ్ర నిరసనకు గురి అవుతున్నది.

పి. ఆర్, కాలేజీ హాస్టల్‌లో లాఠీచార్జీలో గాయపడి, తరువాత ఆసుపత్రిలో మరణించిన సోనాలు అమ్మకునే కుర్రవాడు బాబూరావు లాఠీ దెబ్బల వల్లనే మరణించాడని ప్రత్యక్షులు తెల్పి చెప్పారు.

పోలీసు అత్యాచారాలను ఖండిస్తూ కాకినాడ బార్ అసోసియేషను తీర్మానించింది, శ్రీ యమ్. సత్యనారాయణ అధ్యక్షతన సమావేశమైన బార్ అసోసియేషన్ కేంద్రంలోని ఆంధ్ర మంత్రులు, పార్లమెంటులోని ఆంధ్ర సభ్యులు తక్షణం రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది.

న్యాయవాదులంతా నిన్న కోర్టులను బహిష్కరించారు.

నేను మోసపోయాను అమృతరావు ఉవాచ

విశాఖపట్నం, నవంబరు 5

బవన ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకై కేంద్ర ప్రభుత్వ ప్రకటన వెలువడిన నిమ్మట శ్రీ అమృతరావు తాను మోసపోయి, దీక్ష విరమణ చేసినట్లు అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు తమకు కూడా ఆశ్చర్యం కల్పించినదని ముఖ్యమంత్రి చెప్పుకొన్నట్టు తెలుస్తున్నది.

కేంద్ర ప్రభుత్వాన్ని ఆంధ్ర జాతి ఎన్నటికీ సహించబోదని శ్రీ తెన్నేటి విశ్వనాథం వ్యాఖ్యానించారు.

పశ్చిమ గోదావరికి మలబార్ పోలీసు డివిజన్ల తరలింపు

(విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి)

విజయవాడ, నవంబరు 9

పశ్చిమ గోదావరిజిల్లా ఏలూరు, నరసాపురం, భీమవరంలలో విద్యార్థులు నేరుకూడా నిరాహారదీక్ష సాగిస్తున్నట్టు ఇక్కడకు చేరిన వర్తమానంవల్ల తెలుస్తున్నది.

ఏలూరు విద్యార్థి నాయకులు భవిష్యత్తు కార్యక్రమం గురించి యూనివర్సిటీ విద్యార్థి నాయకులతో చర్చించడానికి వాల్తేరు వెళ్ళినట్టు తెలుస్తున్నది.

నేడు ఏలూరులో ఇద్దరు విద్యార్థులు శ్రీ బి. పూర్ణచంద్రరావు, శ్రీ పట్టాభి నిరాహారదీక్ష సాగిస్తున్నారు.

ఏలూరు జిల్లాలోని తదితర పట్టణాలలో ఊరేగింపులు, బహిరంగసభలను అధికారులు నిషేధించారు.

పశ్చిమగోదావరికి మలబార్ నుంచి రెండు పోలీసు డివిజన్లసుతరలిస్తున్నట్టు తెలుస్తున్నది.

సభలు, ప్రదర్శనలపై ఆంక్షలు

పశ్చిమగోదావరి జిల్లాలో

ఏలూరు, నవంబర్ 4

పోలీసు చట్టం 30 (20) నిబంధనల మేరకు, ముందుగా అనుమతి పొందకుండా, సభలు, ఊరేగింపులూ యేవీ జరగరాదని ఏలూరులో అధికారులు నేడు ప్రకటించారు. పశ్చిమగోదావరిజిల్లాలో యితర అనేకచోట్ల గూడా యిలాంటి ఉత్తరువులే నేటి నుండి అమల్లోకి వచ్చాయి.

ఈ నిషేధాజ్ఞలు నవంబరు 11 వ తేదీ వరకు అమలు జరుగుతాయని అధికారులు ప్రకటించారు.

కేరళరాష్ట్రంనుండి రెండు కంపెనీల పోలీసులబృందం నేడిక్కడకు వచ్చింది.

పశ్చిమ గోదావరికి మలబార్ పోలీసు డివిజన్ల తరలింపు

(విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి)

విజయవాడ, నవంబరు 9

పశ్చిమ గోదావరిజిల్లా ఏలూరు, నరసాపురం, భీమవరంలలో విద్యార్థులు నేరుకూడా నిరాహారదీక్ష సాగిస్తున్నట్టు ఇక్కడకు చేరిన వర్తమానంవల్ల తెలుస్తున్నది.

ఏలూరు విద్యార్థి నాయకులు భవిష్యత్తు కార్యక్రమం గురించి యూనివర్సిటీ విద్యార్థి నాయకులతో చర్చించడానికి వాల్తేరు వెళ్ళినట్టు తెలుస్తున్నది.

నేడు ఏలూరులో ఇద్దరు విద్యార్థులు శ్రీ బి. పూర్ణచంద్రరావు, శ్రీ పట్టాభి నిరాహారదీక్ష సాగిస్తున్నారు.

ఏలూరు జిల్లాలోని తదితర పట్టణాలలో ఊరేగింపులు, బహిరంగసభలను అధికారులు నిషేధించారు.

పశ్చిమగోదావరికి మలబార్ నుంచి రెండు పోలీసు డివిజన్లసుతరలిస్తున్నట్టు తెలుస్తున్నది.

సభలు, ప్రదర్శనలపై ఆంక్షలు

పశ్చిమగోదావరి జిల్లాలో

ఏలూరు, నవంబర్ 4

పోలీసు చట్టం 30 (20) నిబంధనల మేరకు, ముందుగా అనుమతి పొందకుండా, సభలు, ఊరేగింపులూ యేవీ జరగరాదని ఏలూరులో అధికారులు నేడు ప్రకటించారు. పశ్చిమగోదావరిజిల్లాలో యితర అనేకచోట్ల గూడా యిలాంటి ఉత్తరువులే నేటి నుండి అమల్లోకి వచ్చాయి.

ఈ నిషేధాజ్ఞలు నవంబరు 11 వ తేదీ వరకు అమలు జరుగుతాయని అధికారులు ప్రకటించారు.

కేరళరాష్ట్రంనుండి రెండు కంపెనీల పోలీసులబృందం నేడిక్కడకు వచ్చింది.

విజయవాడ విద్యార్థి నాయకులపై క్రూరమైన కేసులు

నిరసన తెల్పాలని శ్రీ ఈడ్పుగంటి నాగేశ్వరరావు విజ్ఞప్తి

విజయవాడ, నవంబరు 5

విశాఖపట్నంలో ఉక్కుఫ్యాక్టరీ నిర్మించాలన్న ఆంధ్రజాతి న్యాయబద్ధ హక్కుకై ఉవ్వెత్తు సాగిన ఆందోళన సందర్భంలో నిజయవాడలో విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహించిన శ్రీ కొల్లి నాగేశ్వరరావు, జాలయ్య ప్రభృతులపై తీవ్రమైన సెక్షనుల క్రింద కేసులు బనాయింపబోతున్నట్లు తెలుస్తున్నదని, ఇది దారుణ చర్యని కృష్ణాజిల్లా విద్యార్థి ఫెడరేషన్ మాజీ అధ్యక్షులు శ్రీ ఈడ్పుగంటి నాగేశ్వరరావు ఖండించారు.

కేంద్ర మంత్రివర్గం, రాష్ట్రముఖ్యమంత్రి ఉక్కు ఫ్యాక్టరీ సమస్యపై ఆంధ్రజాతిని వంచించి, వెన్నుపోటు పొడవటమే కాక ఇటువంటి హేయచర్యకు పూనుకోవటంవిషాదకరమని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

అనేకత్యాగాలకు సైతం వెనుదీయకుండా ఆంధ్ర ప్రజలకు మార్గదర్శికంగా నిలబడిన విద్యార్థిలోకంపై ప్రభుత్వం ప్రతీకారంగా ఈ దారుణ చర్యకు ఒడిగట్టిందని, దీనిపై విద్యార్థులు, యువకులు తమ తీవ్రనిరసన తెలుపవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

విద్యార్థినాయకుల్ని విడుదల చేయాలి

విజయవాడ పట్టణ విద్యార్థి ఫెడరేషన్ డిమాండ్

విజయవాడ, నవంబరు 4

విశాఖ ఉక్కుఫ్యాక్టరీ ఆందోళనోద్యమ సందర్భంగా విజయవాడలో అరెస్టయిన విద్యార్థి నాయకులు శ్రీ కొల్లి నాగేశ్వరరావు ప్రభృతులను వెంటనే విడుదల చేయాలని వారిపై బనాయిస్తున్న కేసులను ఉపసంహరించు కోవాలని డిమాండ్‌చేస్తూ నేడిక్కడ విజయవాడ పట్టణ విద్యార్థి ఫెడరేషన్ కార్యవర్గం తీర్మానించింది.

విజయవాడ పట్టణ విద్యార్థి ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం నేడిక్కడ శ్రీ టి. జగన్మోహనరావు అధ్యక్షతన జరిగింది.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సాధనకై విజయవాడలోసాగిన విద్యార్థి ఆందోళనోద్యమాన్ని సమావేశం సమీక్షించింది. సమావేశంలో పట్టణ విద్యార్థి ఫెడరేషన్ నాయకులు శ్రీ డి. రమేష్ రాష్ట్రవ్యాపితంగా విశాఖ ఉక్కు

(మిగతా 6 వ పేజీలో)

ప్రజాందోళనను తీవ్రం చేయాలి

కార్మికనాయకులు శ్రీ అమలోక్‌రామ్ ప్రకటన

హైద్రాబాద్, నవంబరు 5

రాష్ట్ర ప్రజల న్యాయమైన కోర్కె సాధనకు సాగుతున్న బంద్ ప్రజాందోళనోద్యమాన్ని మరింత తీవ్రతరంచేయాలని విజ్ఞప్తి చేస్తూ, హైద్రాబాద్ నగర కార్మికసంఘాల కార్యవర్గ కమిటీ కన్వీనర్ శ్రీ అమలోక్‌రామ్ నేడిక్కడ ప్రకటన చేశారు.

విశాఖలో అయిదవ ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పాలనే ఆంధ్ర ప్రజల న్యాయమైన కోర్కెను కేంద్ర ప్రభుత్వంచే అంగీకరింపజేయటంలోపూర్తిగావిఫలమైన ఆంధ్ర మంత్రివర్గం, కేంద్రంలోని ఆంధ్ర మంత్రులు తమ పదవులకు రాజీనామా వెంటనే చేయాలనిఆయన డిమాండ్ చేశారు.

లోక్ సభలో ప్రధాని చేసిన ప్రకటన ఆంధ్ర ప్రజల ఆశలను పూర్తిగా వమ్ము చేసిందని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీ అమృతరావు నిరాహారదీక్ష విరమింప జేయటంలో ఆంధ్ర ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు నిర్వహించిన పాత్ర వారి పాలనా నాపట్యపు దివాలాకోరు తనాన్ని వెల్లడిస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

పారిశ్రామిక సంస్థల్లో ఉత్పత్తి తగ్గుదలను అరికట్టడానికి ఆ సంస్థల్లో ఏర్పడిన రెక్గ్నిషన్ కమిటీలను రద్దుచెయ్యవలసిందిగాప్రైవేటు పాలకులు ఉత్తరువు చేశారు.

ముఖ్యమంత్రి రాజీనామా ఇవ్వాలి

శ్రీ తెన్నేటి విశ్వనాథం డిమాండ్

విశాఖపట్నం, నవంబర్ 5

విశాఖలో ఉక్కుఫ్యాక్టరీ నిర్మించే విషయంపై రేడియోలో వచ్చినవార్త నిజం అయితే మీరు రాజీనామా యివ్వడం సబబైన విషయమని, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి రాష్ట్ర శాసన సభ్యులు, విశాఖ ఉక్కుఫ్యాక్టరీ అఖిలపక్ష కార్యావరణ కమిటీ అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడు టెలిగ్రాంయిస్తూ డిమాండ్ చేశారు.

ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన విషయంలో, ఆంధ్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచారని ఆయన విమర్శించారు.

శాసనసభ అత్యవసర సమావేశంకై డిమాండ్

10 రోజులలోపల కేంద్రం తన వైఖరిని మార్చుకొని విశాఖపట్నంలోనే ఉక్కుఫ్యాక్టరీని

(మిగతా 2 వ పేజీలో)

ముక్తుందీక్షకు సానుభూతిగా పలువురి నిరశనదీక్ష

ఆహార ధాన్యాల ధరల తగ్గింపు సమస్యపై ఆంధ్రరాజధానిలో ఆందోళనకొనసాగింపు

హైద్రాబాద్, నవంబరు 5

ఆహారధాన్యాల ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ప్రముఖ కార్మిక నాయకులు శ్రీ ముక్తుం మొహిద్దీన్ సాగిస్తున్న నిరాహార దీక్షకు సానుభూతిగా ఒక కాంగ్రెసు కార్యకర్తతో సహా నేడిక్కడ పెక్కుమంది నిరాహార దీక్షను ప్రారంభించారు.

మెదక్ జిల్లా కిసాన్‌సభ కార్యదర్శి శ్రీ యం. కె. మొహిద్దీన్ నాయకత్వాన 5 గురు కిసాన్‌సభ కార్యకర్తలు 48 గంటలు నిరాహారవ్రతాన్ని ప్రారంభించారు.

అన్వరుల్-ఉలమ్ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు కూడా నిరాహారదీక్ష ప్రారంభించారు.

అలాగే కాంగ్రెస్‌కార్యకర్త శ్రీ జాకూర్ బసర్‌సింగ్, సంఘసేవకుడు శ్రీ కె. బలరామ్ గులాబ్ సింగ్ ధాని, మహిళా మండలి కార్యకర్త శ్రీమతి పి. లక్ష్మి, ఒక రోజు నిరాహార దీక్ష సాగిస్తున్నారు. శ్రీ రాబుదాస్ అనే కార్మికుడు 3 రోజుల నిరాహార దీక్షను ప్రారంభించారు.

వివిధ రాజకీయ పార్టీల నాయకులు వందలాది కార్మికులు, నేడు ముక్తుంను పరామర్శించి వెళ్ళారు.

తణుకు విద్యార్థుల సమర నినాదం

'మేల్కొండి! ఆంధ్రుల గౌరవం నిల్పండి!'

గరల్స్, మల్టీపర్పస్ హైస్కూల్స్‌లో సమ్మె: విద్యార్థుల నిరాహారదీక్ష కొనసాగింపు

(విశాలాంధ్ర విలేకరి)

తణుకు, నవంబరు 5

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన విషయమై కేంద్ర ప్రభుత్వం విస్పష్టమైన నిర్ణయం చేసేవరకు ఆందోళనోద్యమాన్నికొనసాగించాలని తణుకు విద్యార్థులు గతరాత్రి తీర్మానించుకొన్నారు.

నిన్న కేంద్రప్రభుత్వం లోక్‌సభలోచేసిన ప్రకటనను రేడియోలో విన్నంతనే విద్యార్థులు సమావేశమై పై నిర్ణయం చేశారు.

కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రకటన ఆంధ్రులను, ఆంధ్ర విద్యార్థి ఉద్యమాన్ని అవమానపర్చేదిగా వుందని, కాన ఆంధ్రులు, విద్యార్థులు, వెంటనే మేల్కొని జాతీయ గౌరవాన్ని కాపాడవలసిన సమయం వచ్చినదని ఈ సమావేశంలో తీర్మానించారు.

తాలూకా ఆఫీసు యెదట నేడు నిరాహార దీక్ష సాగిస్తున్న వారిపేర్లు యివి:

జి. సూర్యప్రకాశం, యస్. హరిశ్చంద్రరావు, పి. నాగేశ్వరరావు, సి హెచ్. నాగేశ్వరరావు, పి. అప్పారావు, కె. సత్యనారాయణ, కె. సుబ్బారావు, ఎస్. నాగరాజు, వి. ఎలపతిరావు ఎస్. వి. సత్యనారాయణ.

నేడు తణుకు గరల్స్ హైస్కూలు మల్టీపర్పస్ హైస్కూలు విద్యార్థులు సమ్మెకిశారు.

పాలిటెక్నిక్ కాలేజీకి సెలవు లివ్వాలి

కాలేజీ విద్యార్థుల ఆరురోజుల దీక్ష

పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థులు నేటి నుంచి ఆరు రోజులపాటు నిరాహారదీక్షకు ఉపక్రమించారు. నిరాహారదీక్ష సాగిస్తున్న వారిలో కాలేజీ యూనియన్ అధ్యక్షులు శ్రీ ఆవంట గణేంద్రం, ఉపాధ్యక్షులు శ్రీ పి. కృష్ణారావు, కలిదిండి సత్య సూర్యనారాయణరాజు, నెక్కంటి సత్యనారాయణ, ఎ. భాస్కరరావులు వున్నారు.

కొలంబో పథకంక్రింద భారత్ సిలోన్‌కు 1000 గేదెలను దూడలతోసహా ఉచితంగా యిస్తుంది.

ఆంధ్ర ప్రజల ఆతిథ్యం

సామర్లకోటలోనిలిచిపోయిన రైలు ప్రయాణీకుల ప్రశంస

కాకినాడ, నవంబరు 5

సామర్లకోట వద్ద రైళ్ళు నిలిచిపోయిన వలితంగా 30 వ తేదీ నుండి ఈ రోజు మధ్యాహ్నంవరకు నిలిచిపోయిన 600 మంది ప్రయాణీకులకు, సామర్లకోట, పిఠాపురం, పెద్దాపురం, కాకినాడ, ఆ పరిసర గ్రామాల ప్రజలు, వారికి అవసర మయినంతమేర అన్నపానీయాలు కలుగజేశారు. కాఫీలు, అల్పాహారాలు, భోజన వసతులు సమకూర్చారు.

స్థానిక రోటరీ క్లబ్బు కార్యదర్శి శ్రీ కె. ఆర్. రాజు, క్లబ్బు సభ్యులు డాక్టర్ సి. యస్. రాజు, శ్రీ ఏ. కె. మోహన్ ప్రయాణీకులను పరామర్శించారు.

ఈ రోజు సాయంత్రం 1.45 గంటలకు వాడ్రేలులో బయలుదేరి పోయారు.

రైలు బయలుదేరేముందు స్థానిక ప్రజలు తమపట్ల చూపిన ఆదరాభిమానానికి కృతజ్ఞతగా వారు 'సామర్లకోట జిందాబాద్, స్టేషన్ మాస్టర్ జిందాబాద్' అంటూ నినాదాలు చేశారు.

తమ న్యాయమైన కోర్కెలకోసం ముమ్మరమైన పోరాటం మధ్యలోకూడా ఆంధ్ర ప్రజలు ఎంతహుందాగా వ్యవహరించగలరో తాము మూడు నాలుగు రోజులో కండ్లారా చూచామని, ఆంధ్రప్రజల హృదయపూర్వకమైన ఆతిథ్యాన్ని అనుభవించామని ప్రయాణీకుల్లోని కొందరు రాష్ట్రేతరులు విశాలాంధ్ర విలేకరితో చెప్పారు.

అలహాబాద్ విద్యార్థులపై బాష్పవాయు ప్రయోగం

పోలీసులు యూనివర్సిటీ ఆవరణలో అడుగు పెట్టినందుకు వైస్ ఛాన్సలర్ ఖండన

అలహాబాదు, నవంబరు 5

అలహాబాదు విశ్వవిద్యాలయ ప్రాంతంలో నేటి సాయంత్రం కోపోద్రిక్తులైన విద్యార్థి సమూహాన్ని చెదరగొట్టడంకోసం పోలీసులు అనేకసార్లు లాఠీచార్జీలు, బాష్పవాయు ప్రయోగాలు జరిపారు.

విద్యార్థులు పోలీసులపై రాళ్ళుపర్వారని, ఒక విద్యార్థికి ఉపకేంద్రానికీ, పోలీసు గస్తీవ్యానుకి నిప్పుపెట్టారనీ ఆరోపించారు.

పోలీసులు జరిపిన లాఠీచార్జీలలో సుమారు నలభైమంది విద్యార్థులు గాయపడ్డారనీ, పోలీసులు కూడా అదే సంఖ్యలో గాయపడ్డారనీ తెలియజేశారు.

నేడు జరిగిన పరుసలవ్యవస్థా సాయంత్రంతరువు సుమారు 100 మందిని అరెస్టు చేశారనీ, వారిలో అధికసంఖ్యాకులు విద్యార్థులనీ తెలుస్తోంది. వారిలో 35 మందిని హాస్టల్‌లోను, సెనేట్ హాలువద్ద అరెస్టు చేశారు.

నేటి ఉదయం ప్రివెంటివ్ డిటెన్షన్‌నిబంధన క్రింద అలహాబాదువిశ్వవిద్యాలయఅధ్యక్షులు శ్రీ గంగా ప్రసాద్ పాండేను, మరో ముగ్గురు విద్యార్థులను అరెస్టు చేశారు.

విద్యార్థుల్కి, ఉపకేంద్రం, పోలీసువ్యాన్ కూడా పంటలో తగులబడి పోయాయనీ, విద్యార్థులు రాళ్ళు విసరడంవల్ల అగ్నిమాపక దళం మంటలను ఆర్పడానికి రాలేకపోయిందని కూడా తెలియజేశారు.

విద్యార్థులు 144వ సెక్షనును ధిక్కరించి హోంపంతి దిష్టిబొమ్మను తగులబెట్టడానికి కల్నల్‌గంజ్ పోలీసుస్టేషన్ వద్దకు ఊరేగింపుగా వెళ్ళడానికి ప్రయత్నించడంతో పై సంఘటనలు జరిగాయి.

ఊరేగింపు పోలీసుస్టేషనుకు చేరుకోగా వారినిచెదరిపోవలసిందిగా పోలీసులుకోరారు. దాని ఊరేగింపులోనివారు అక్కడే అరి

(మిగతా 2 వ పేజీలో)

రాజమండ్రి, నవంబరు 5

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సమస్యపై కేంద్ర ప్రభుత్వ దగాకోరు ప్రకటనకు నిరసనగా, ఉద్యమ లక్ష్యసాధనకై ప్రభుత్వ కార్యాలయాలవద్ద శాంతియుత పికెటింగ్ సాగించాలని ప్రజాపార్టీ నాయకులు డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావు అధ్యక్షతను జరిగిన స్థానిక అఖిలపక్ష కమిటీ నిర్ణయించింది.

అమృతరావు నిరాహారదీక్ష విరమించినప్పటికీ ఉక్కు ఫ్యాక్టరీకై పోరాటాన్ని విరమించరాదని ఆగ్రహావేశాలో నిలబడినవారికో రాజమండ్రి విద్యార్థులు కూడా ఉన్న విషయం పాఠకులకు విదితమే. పట్టణంలోని వివిధ విద్యాలయాల్లో విద్యార్థులు ఆనాటి నుండి నేటివరకు తమ నిరాహారదీక్షను కొనసాగిస్తున్నారు.

పట్టణంలోని వివిధ రాజకీయ పక్షాల తరపున కోటగుమ్మంవద్ద దళాలవారీగా నిరాహారదీక్ష సాగిస్తున్నారు.

తొలివార్తలు

రాజమండ్రి, నవంబరు 5

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన సమస్యపై ఆంధ్రులను అవమానపరుస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేసిన ప్రకటనలో కోపోద్రిక్తులైన రాజమండ్రి విద్యార్థులు నేటి ఉదయాన అప్పుకాలేజి ప్రాంతంలో టెలిగ్రాఫ్ తీగలను తెంచారు.

రాజమండ్రిలో నేడు సిటీ బస్సులు, ఇక్కడనుంచి ఇతర ప్రాంతాలకు వెళ్ళే బస్సులు ఎక్కడివక్కడే నిలిచిపోయాయి.

రాజమండ్రిమీదుగా ఇతర ప్రాంతాలకు వెళ్ళే లారీలను విద్యార్థులు అప్పుకాలేజీవద్ద నిలిపివేస్తున్నారు. వాటిని ముందుకు కదలనివ్వటంలేదు.

కేంద్ర ప్రభుత్వం ఆంధ్రజాతికి అవమానకరమైన ప్రకటన చేసిన తరువాత కూడా, పదవులు పట్టుకు ప్రాకులాడుతున్న కేంద్రంలోని ఆంధ్ర మంత్రులను రాష్ట్ర మంత్రులను పట్టణంలోని వివిధ రాజకీయ పక్షాలవారు, వివిధ వర్గాలవారు అసహ్యించుకొంటున్నారు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని సాధించాలన్న పట్టుదలప్రజలలో ఇప్పుడు మరింత పెరిగింది.

అఖిలపక్ష కార్యావరణ సమితి వారు పట్టణంలో ప్రజలు ప్రశాంతంగా వుంటూ, పట్టుదలతో, శాంతియుతంగా పోరాటాన్ని సాగించవలసిన అవసరాన్ని వివరిస్తూ ప్రచారం చేస్తున్నారు.

భవిష్యత్తు కార్యక్రమంరూపొందించేవరకు నిరాహారదీక్ష ఉద్యమం కొనసాగించవలసి వుందని ప్రజలకు వాగ్దానం చేశారు.

కొందరు న్యాయవాదులు నేడు కోర్టులను బహిష్కరించారు.

ప్రకాశం విగ్రహం వద్ద నేడు నిరాహార దీక్ష సాగించినవారి పేర్లు ఇవి:

శ్రీ ఏడిద కామేశ్వరరావు (3 వ రోజు) శ్రీ వై వీ(రాజు(3 వ రోజు) శ్రీ డి. వల్లూరావు, ఏలూరి సీతారామ్, పి. అప్పారావు పి. సూర్యనారాయణ, మీసాల సత్యనారాయణ, ఎమ్. సత్యనారాయణ

ప్రభుత్వ ట్రయినింగ్ కాలేజీవద్ద శిబిరంలో నిరాహార దీక్ష సాగిస్తున్న వారిపేర్లు:

పి. రామచంద్రరావు, మంత్రవాది హరనాథ్ ఎస్. రామారావు వి. సత్యనారాయణ, ఎస్. వెంకటరమణకంభంవారిసత్రంలో నలుగురు నిరాహారదీక్ష సాగిస్తున్నారు.

తాంపేట లూథరన్‌హైస్కూలువద్ద శిబిరంలో నోరి సన్యాసిరావు (15 సంవత్సరాలు) 5 వ రోజు, ఎ. శివరావు 2 వ రోజు, నాగేశ్వరరావు, ఎస్, వెంకటేశ్వరరావు, కట్టా సింహాచలం 2 వ రోజు, సన్యాసిరావు నిరాహారదీక్ష సాగించారు.

లక్ష్యం సిద్ధించేవరకు అమరణ నిరాహారదీక్ష సాగిస్తానని చిరంజీవి సన్యాసిరావు నేడు ప్రకటించారు.

రాయాటాకీస్‌వద్ద ఇద్దరు నిరాహార దీక్ష సాగిస్తున్నారు.

విద్యార్థులు, ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ దిష్టిబొమ్మను తగులపెట్టారు.

బ్రహ్మానందరెడ్డి, అమృతరావుల బొమ్మలు దహనం

మండపేట, నవంబరు 5

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీపై కేంద్రప్రభుత్వ ప్రకటనతో కోపోద్రిక్తులైన ప్రజలు తూర్పు గోదావరిజిల్లా పాలేశ్వరంలో నేడు అమరావతులను తెచ్చి, వాటి మెడలకు ఇందిరాగాంధీ, అశోక్‌మెహతా, బ్రహ్మానందం, బ్రహ్మానందరెడ్డి, యిత్యాదుల పేరుమీద గల దొడ్డలకట్టి మేళతాళాలతో ఊరేగించారు.

బ్రహ్మానందరెడ్డి, అమృతరావు గడ్డి బొమ్మలనుగూడా ఊరేగించి, ఊరిబయటకు తీసుకెళ్ళి, వాటిని దహనం చేశారు.

ఈ నెల 1 వ తేదీన మండపేటలో పెట్రోల్ ఎక్సైజ్ ధ్వంసం చేయబడింది. తత్ఫలితంగా అది తిరిగి పని చేస్తున్నది.

నిన్నటివరకు ప్రశాంతంగావున్న పరిస్థితి, నేడు హఠాత్తుగా పరోక్షమైంది. నేడు బస్సులు సక్రమం లేదు. ప్రయాణాలు బంద్ అయ్యాయి. తాలూకా ఆఫీసు మూత పడింది. వ్యాపార సంస్థలు స్తంభించిపోయాయి.

ఉస్మానియా వ్యవహారం

తరగతులు ప్రారంభించడానికి ఉపాధ్యాయుల నిర్ణయం

హైద్రాబాద్, నవంబరు 5

వచ్చే సోమవారం నుంచి తమ తమ పనులలోనికి వెళ్ళడానికి ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆర్ట్స్, సైన్స్ కళాశాలల ఉపాధ్యాయులు నేడిక్కడ నిర్ణయించారు.

పై ఉపాధ్యాయుల సర్వసభ్య మండలి సమావేశంలో మెజారిటీ ఓట్లతో, యీనిర్ణయం చేశారు. ప్రతి కళాశాల ఉపాధ్యాయుల అసోసియేషన్‌లో తమ తమ అభిప్రాయాలను తెలుసుకోవాలని, ఈ అభిప్రాయాలను సర్వసభ్యమండలిలో చర్చించాలని నిర్ణయించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆధ్వర్యం క్రిందవున్న కళాశాలల ఉపాధ్యాయుల సమావేశంలో యీ పై నిర్ణయంచేయబోయేముందు ఉపాధ్యాయులతో తీవ్రమైన చర్చలు జరిపారు. సమ్మెకొనసాగించాలని 83 ఓట్లురాగా, సమ్మెకు వ్యతిరేకంగా 93 ఓట్లు వచ్చాయి. విశ్వవిద్యాలయం స్వయంప్రతిపత్తికై, డా. డి.యస్. రెడ్డిని వైస్‌ఛాన్సలర్ పదవిలో పరో రెండేండ్లపాటు వుంచాలన్న సమస్యపై విద్యార్థులనుబొస్పించడం మంచిది గాదంటూ అనేకమంది ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంస్థను ఆలోచించారు. విద్యార్థులు తమ తమ తరగతులకు హాజరుకావడానికి, యేదో ఒకటి చేయాలని వారు కోరారు.

ఈ ఉద్యమంలో విద్యార్థులను యెవరూ బొస్

పనామా విజేత శ్రీ మిహిర్ సేన్‌కు సన్మానం

పనామా, నవంబరు 5

పనామా కాలువ పండల గవర్నరు శ్రీ రాబర్టు ప్లిమింగ్ నిన్న పనామా విజేత, భారత గజ ఈతగాడు అయిన శ్రీ మిహిర్ సేన్‌ను సన్మానించాడు. గతవారం పనామా కాలువను ఈదుటతో శ్రీ సేన్ దాదాపు ప్రపంచంలోని పెద్ద కాలువ లన్నింటినీపూర్తి చేసినట్లే. స్వయంపలన చోదకుడు అని తీరుడు యిచ్చాడు.

శ్రీ సేన్ సెంట్రల్ అమెరికాలో భారత రాయబారి అయిన డాక్టర్ నరంజన్‌సింగ్ అతిథిగా వున్నారు. మిహిర్‌సేన్ రేపు భారత దేశానికి వస్తాడు.

రంజి ట్రోఫీ పోటీలు

తిరువనంతపురం నవంబరు 5

నవంబరు 11, 12, 13 తేదీలలో ఇక్కడ జరగనున్న రంజీ ట్రోఫీ పోటీలో పాల్గొంటున్న కేరళ జట్టుకు తిరువనంతపురం వైద్య కళాశాలకు చెందిన కె. మోహన్ నాయకత్వం వహిస్తారు.

కేరళజట్టులో పాల్గొంటున్న మిగిలిన సభ్యులుగా బకిన్ పండిట్, రవి అప్పన్, హెచ్. దేవదాస్, ఐ. వి. గోవిందన్, టి. కె. మాధవన్, కె. కేలప్పన్, ఆర్. రఘునాథ్, యస్. పి. షట్లక్, హెచ్. శ్రీనివాసన్, వి. కల్యాణసుందరం, టి. వి. యస్. మణి. సి. సేతుదాస్, వి. రామ్ మోహన్ పాల్గొంటున్నారు.

దక్షిణ మండల వాలీబాల్ పోటీలలో మైసూరు విజయం

చిదంబరం, నవంబరు 5

దక్షిణ మండల ఇంటర్ - యూనివర్సిటీ వాలీబాల్ క్వార్టర్‌ఫైనల్ పోటీలలో మైసూరు జట్టు, కర్నాటక జట్టును 15-9; 11-15, 16-14 పాయింట్లతో ఓడించింది.

మైసూరు జట్టుకు చెందిన సిద్దయ్య, షేక్ మిలాంగ్ సాహెబ్ గొప్ప నేర్పును ప్రదర్శించి విజయానికి కారకులయ్యారు.

కర్నాటక జట్టుకు చెందిన జి. ఖాన్, బైజుద్దీన్ తమ నేర్పును ప్రదర్శించినప్పటికీ లాభంలేక పోయింది.

1968 ఒలెంపిక్ పోటీలలో భారత్ ప్రవేశం

జూరిచ్, నవంబరు 5

1968 ఒలెంపిక్ ఫుట్‌బాల్ పోటీలలో పాల్గొంటున్న 73 దేశాలతోబాటు భారత దేశం కూడా పాల్గొంటున్నదని అంతర్జాతీయసాకర్ (యస్. ఐ. యస్. ఎ) సమాఖ్యనిన్న ఇక్కడ ప్రకటించింది.

యస్. ఐ. యస్. ఎ ఎమెచ్యూర్ కమిటి నవంబరు 18 న సమావేశమై పోటీలలో పాల్గొంటున్న దేశాల ప్రవేశపత్రాల్ని పరిశీలిస్తుంది.

బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో సతీష్ భట్నాగోయిల్‌ల మధ్య పోటి

జబల్‌పూర్, నవంబరు 5

సాత్పుర క్లబ్‌లో నిన్న ఇక్కడ జరిగిన సెంట్రల్ ఇండియా బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పురుషుల సింగిల్స్‌పోటీలలో మైసూరుకు చెందిన సతీష్ భట్నాగ్. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన గోయిల్ పాల్గొన్నారు.

వీరు డబుల్స్ ఫైనల్స్ పోటీలలో ఉత్తర ప్రదేశ్‌కు చెందిన మీనా షాహా, దమయంతి నుబేదార్‌లు రైల్వేలకు చెందిన అప్ప సోదరీ మణులచే ఓడింపబడ్డారు.

వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఆంధ్ర జట్టుపై పంజాబ్ గెల్పు

హైదరాబాదు, నవంబరు 5

15వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో పంజాబ్ జట్టు సెమి ఫైనల్స్‌లో ఆంధ్ర జట్టును ఓడించింది.

ఫెబ్ మైదాన్ ఫ్లడ్ లిట్ కోర్టుపై సర్వీసెస్, బొంబాయి జట్టును 15-1, 15-4 స్కోరుతోను, రైల్వేల జట్టు ఢిల్లీ జట్టును 15-8, 13-10, 15-6 తోను' ఉత్తరప్రదేశ్ జట్టు హిమాచల్ ప్రదేశ్‌ను 15-6, 15-9 స్కోరుతోను ఓడించి ఈ జట్లన్నీ సెమి - ఫైనలుకు చేరుకున్నవి.

తూర్పుమండల ట్రోఫీ పోటీలలో అస్సాం-బెంగాల్ పాఠశాలల మధ్య పోటీ

జెంషెడ్‌పూర్, నవంబరు 4

తూర్పు మండల రూఫ్ టీహార్ ట్రోఫీ పోటీలలో తంతోజు అస్సాం పాఠశాలకు, బెంగాల్ పాఠశాలకు మధ్య పోటీ జరిగింది. బెంగాల్ పాఠశాలకు చెందినవారు 6 వికెట్ల నష్టానికి 237 పరుగులు చేశారు.

వలాస్‌నంది 140 పరుగులు, స్కిప్పర్ అరబ్‌దత్తా 62 పరుగులు చేశారు.

వచ్చే రోజులు జరిగే ఈ తూర్పు మండల పోటీలలో బెంగాల్, బీహార్, ఒరిస్సా, అస్సాం పాఠశాలలకు చెందినవారు పాల్గొంటున్నారు.

రంజి ట్రాఫి క్రికెట్ పోటీలో హైద్రాబాద్ - మైసూరు జట్ల మధ్య పోటీ

బెంగుళూరు, నవంబరు 6

రంజి ట్రాఫి క్రికెట్ పోటీల ప్రారంభం నేడు హైద్రాబాదు - మైసూరు జట్టులమధ్య జరిగిన పోటీలో ఆట ముగిసేసరికి హైద్రాబాద్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో మొత్తం ఆరుపుయ్యారు.

హైద్రాబాదుజట్టు రెండు వికెట్ల నష్టానికి 53 పరుగులు మాత్రం చేసింది.

పశ్చిమ మండలఅఖిల భారత పాఠశాలల క్రికెట్ పోటీలు

బొంబాయి, నవంబరు 4

పశ్చిమ మండల అఖిల భారత పాఠశాలల క్రికెట్ సెమి-ఫైనల్ పోటీలలో బొంబాయి లోని XI పాఠశాలల జట్టు, మహారాష్ట్ర XI, పాఠశాలల జట్టుపై మొదటి ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 344 పరుగులు చేశారు. కెప్టన్ ఐషీముద్దీన్, అజిత్‌నాయక్‌లు కలసి 6 వ వికెట్టుకు 159 పరుగులు చేశారు.

విదర్భ-మధ్యప్రదేశ్‌ల మధ్య క్రికెట్ పోటీ

ఇందోర్, నవంబరు 6

నెహ్రూ స్టేడియంలో జరుగుతున్న రంజీ ట్రాఫి క్రికెట్ ఫిక్చర్ పోటీలలో భోజన వేళకు ఎదర్భ 9 వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. మధ్యప్రదేశ్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 157 పరుగులు చేసింది.

ఆఫ్రికా దేశాల అగ్రనాయక సభ ప్రారంభం

అడిస్‌అబాబా, నవంబరు 5

ఆఫ్రికా ఐక్యతా సంస్థ 4 వ అగ్రనాయక సభ నేటి సాయంత్రం లాంఛన ప్రాయంగా ప్రారంభమైంది.

ఈ ప్రారంభోత్సవంలో ఇథియోపియా చక్రవర్తి హెయిలీ సెలాసీ మాట్లాడుతూ మన - గినీల మధ్య వివాదాన్ని ఈ మహాసభ తన ఎజెండాలో ప్రధానాంశంగా చర్చకు తీసుకుంటుందని అన్నారు.

మొదట నిర్ణయించిన కార్యక్రమం ప్రకారం హెయిలీ సెలాస్ ప్రారంభోపన్యాసం అనంతరం అనేకమంది వక్తలు ప్రసంగించవలసి వుంది. కానీ ఆ కార్యక్రమం రద్దు చేయబడి సభ రేపటికి వాయిదా పడింది.

హెయిలీ సెలాసీ ఉపన్యాసానంతరం ఆఫ్రికా ఐక్యతా సంస్థ ప్రధాన కార్యదర్శి దియల్లో ఒక ప్రకటన చేస్తూ నేటి రాత్రి జరగవలసిన మంత్రిమండలి సమావేశం గ్రీనిచ్ కాలమానం ప్రకారం రేపు ఉదయం 7 గంటలకు ప్రారంభమౌతుందని చెప్పారు.

ఘనాచే గినీ ప్రతినిధుల విడుదల

అడిస్ అబాబా, నవంబరు 5

ఘనా ప్రభుత్వం తాను నిర్బంధించిన గినీ ప్రతినిధి వర్గాన్ని నేటిరాత్రి విడుదల చేసిందని ఇక్కడ అధికారయుతంగా ప్రకటించారు.

ఆఫ్రికా ఐక్యతా సంస్థ మంత్రి మండలి సమావేశంలో పాల్గొనే నిమిత్తం కొనాక్రీ నుండి బయలుదేరి వచ్చిన గినీ విదేశాంగ మంత్రిని, మరో 13 మంది ప్రతినిధులను ఘనా ప్రభుత్వం అక్రాలో బంధించిన విషయం పాఠకులకు విదితమే.

అడిస్ అబాబాలో నాజర్‌కు ఘన స్వాగతం

అడిస్‌అబాబా, నవంబరు 5

ఆఫ్రికా ఐక్యతాసంస్థ అగ్రనాయక సభలో పాల్గొనడానికై నేడిక్కడికి వచ్చిన ఐక్యఆరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్‌కు ఘన స్వాగతం లభించింది.

ఇంతటి ఘనస్వాగతం ఇక్కడికి వచ్చిన ఆఫ్రికా నాయకుల కెవరికీ లభించలేదు.

ఇథియోపియా చక్రవర్తి హెయిలీ సెలాసీతో కలిసి నాజర్ అధికార వేదిక దిశగా నడుస్తూవుండగా ఆయనను అభినందించడానికై 2 వేల మంది ప్రజా సమూహం పోలీసు వలయాన్ని ఛేదించుకొని ముందుకు ఉరికారు.

కాంగ్రెసు మహాసభ రద్దు

భోపాల్, నవంబరు 5

జనవరిలో భోపాల్‌లో జరపతలపెట్టిన కాంగ్రెస్ మహాసభ రద్దుఅయినట్లు శ్రీ కామరాజ్‌నాడార్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ దౌర్జన్యం

హుజూర్‌నగర్ తాలూకా కమ్యూనిస్టు నాయకునిపై

కోదాడ, నవంబరు 4

నల్లగొండజిల్లా హుజూరునగర్ తాలూకా పొనుగోడుసర్పంచ్, తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ అనుమాల లింగయ్య ఇంటిమీద తేరోజు ఉదయం 7 గంటల ప్రాంతంలో సుందరి సోములు అనే మార్క్సిస్టుకమ్యూనిస్టుపార్టీ కార్యకర్త నాయకత్వాన పది పన్నెండు మంది వ్యక్తులు దాడిచేసికొట్టారు. లింగయ్యను ఆయన భార్య లక్ష్మమ్మను కొడుకు సోమనాదంను, కోడలు పార్వతమ్మనుకూడ వారు కొట్టారు. పంచాయతీ బోర్డు నుంచి ప్రావర్టీ సర్టిఫికెట్ కావలసి కుడిపాల రామయ్య వచ్చాడు, ఆయనకు సర్పంచ్ దానినియిచ్చి పంపివేశాడు మార్క్సిస్టు కమ్యూనిస్టు కార్యకర్త సుందరం సోములు వచ్చి అలుకువల్లి వీరయ్యకు సంబంధించిన ప్రావర్టి సర్టిఫికెట్ యివ్వమంటే కావలసిన వాళ్ళు వచ్చి తీసుకువెళ్ళుతారులే అని సర్పంచ్ చెప్పాడు.

దానిమీద ఆయన్ను తిడుతూ "ఎందుకివ్వవూ నీకు మత్తుఎక్కిందా!" అని నానా దుర్భాషలాడి మీదపడి కొట్టడం జరిగింది. లింగయ్య చంకలో చంటి పిల్లవాడు వున్నా కూడ లెక్కచెయ్యకుండా కొట్టాడు. బండి కట్టుకొని గందేపల్లి పోలీసుస్టేషన్‌కువస్తుంటే దారిలో 40, 50 మంది సుందరి బసవయ్య నాయకత్వాన బండినిచుట్టివేసి సంతకం పెడతారాలేదా అని అడిగారు. కాని ఆయన సంతకం పెట్టలేదు. ఆతరువాత హుజూర్‌నగర్‌లో ఎస్. పి., ఎ. ఎస్. పి. అక్కడవుంటే తాలూకా కమ్యూనిస్టుపార్టీ తరపున శ్రీ చింతలపూడి రాములు, శ్రీ పి. రామకోటేశ్వరరావులు వారికి పరిస్థితిని చెప్పారు, ఎ. ఎస్. పి. ఈ రోజునే పొనుగోడువెళ్ళి అక్కడ దర్యాప్తు జరుపుతామని చెప్పారు. ఈ దాడి జరగక ముందు మార్క్సిస్టు పార్టీ నాయకులు శ్రీ కొత్తా నరసయ్య, శ్రీ కె. నారాయణ, శ్రీ సుంకర లక్ష్మీనరసయ్యలు పొనుగోడులో పార్టీ సమావేశంపేసి ఉదయం ఈ దాడిచేశారు. లోగడహుజూర్ యిలాంటి సంఘటనలు చాలా జరిగినవి. శ్రీ అనుముల లింగయ్య ఇక్కడ తాలూకా కమ్యూనిస్టుపార్టీ నాయకులలో ముఖ్యులు.

వియత్నాంలో అమెరికా సైనిక బలగాలు

తక్షణం ఉపసంహరించాలనిప్రావ్దా డిమాండ్

మాస్కో, నవంబరు 5

వియత్నాం నుండి అమెరికా సైనిక బలగాలను తక్షణం ఉపసంహరించాలని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక ప్రావ్దా నేడు డిమాండ్ చేసింది.

వియత్నాంప్రజాస్వేచ్ఛకంపైఅమెరికా కొనసాగిస్తున్నయుద్ధాన్ని అంతంచేయడానికి, దక్షిణ వియత్నాంనుండి అమెరికా సైనికాబలగాలను తక్షణం ఉపసంహరించ చేయడానికి సంఘటిత పోరాటం కొనసాగించడం సకల ప్రజాస్వతంత్ర కర్తవ్యంగా సోవియట్ యూనియన్ భావిస్తున్నది, 'అని ప్రావ్దా స్పష్టం చేసింది.

రెండు అమెరికా యుద్ధ విమానాలు ధ్వంసం

హాంగ్‌కాంగ్, నవంబరు 5

ఉత్తరవియత్నాంపై అగ్నివర్షంకురిపించడానికివచ్చిన రెండు అమెరికా యుద్ధవిమానాలను ఉత్తర వియత్నాం నేడు కూల్చివేసిన దని ఉత్తరవియత్నాం వార్తాసంస్థ ప్రకటించింది.

కాంబోడియా సరిహద్దులో భీషణ సంగ్రామం

కాంబోడియా సరిహద్దులో అమెరికా సేనలూ, వియత్నాం గెరిల్లాలకూ మధ్య భీషణ సంగ్రామం జరిగిందని అమెరికా సైనిక ప్రతినిధు నేడు సైగాన్‌లో ప్రకటించారు.

సైగాన్‌కు నైరుతిగా 65 మైళ్ళదూరంలో గల మైనిహ్ పట్టణం వరిసరాలలో గెరిల్లాలకూ, అమెరికా సైనికులకూ మధ్య 48 గంటలపాటు సంకుల సమరం జరిగిందని వారు చెప్పారు.

మైనిహ్ నగరానికి ఉత్తరంగా 10 మైళ్ల దూరంలో ఒక కంపెనీ సైనిక బలంతో తొలత ఈ పోరాటం చెలరేగినదిగా ఇలాంటి సంఘటన జరిగింది.

అమెరికా సైనిక బలగాలమీద విరుచుకపడడానికి గెరిల్లాలు తమ భూగర్భ బంకర్ల నుండి 6 రెట్లు విస్తృతిగా ముందుకు దూసారని అన్నారు.

అధిక సంఖ్యలో గెరిల్లాదళాలు ఒకదాని వెంట మరొకటి విరుచుకపడడంతో అమెరికా మొదటి డివిజన్ 25 వ డివిజన్‌పు చెందిన సైనిక బలగాలను భారీ ఎత్తున హెలికాప్టర్ల ద్వారా దించారని చెప్పారు.

ఈ పోరాటంలో రెండు వందలమంది గెరిల్లాలు మరణించినట్లు సైతం అతడు చెప్పుకొన్నాడు.

సైనిక బస్సు ధ్వంసం

హ్యూ - క్వాంగ్‌ట్రె నగరాల మధ్య గెరిల్లాలు మందుపాతరలుపెట్టి ఒక సైనిక బస్సును ప్రేల్చివేశారు. దానిలో 7 గురు మరణించారని, 9 మంది గాయపడ్డారని అమెరికా సైనిక ప్రతినిధి చెప్పాడు.

సైగాన్ శివార్లలో నేటి ఉదయం గెరిల్లాలు ఒకచోట బాంబు విసరిన పరిణామ మారు గురు గాయపడ్డారని అతడు చెప్పాడు.

ఒకేనెలలో గెరిల్లాలచేతిలో 2వేల శత్రుసైనికుల హతం

వియత్నాంగ్ గెరిల్లాలు సెప్టెంబరు మాసం ఒక్క నెలలోనే దిన్ రాష్ట్రంలో 2118 మంది శత్రు సైనికులను హతమార్చారనీ, వారిలో 1054 మంది అమెరికా దురాక్రమణ దారులూ, 51 మంది దక్షిణకొరియా సైనికులు ఉన్నారనీ విముక్తి సంఘటన వార్తా సంస్థ పంపిన వార్తలను ఉత్తర వియత్నాం వార్తాసంస్థ విడుదల చేసింది.

ఈ పోరాటంలో 2 బెటాలియన్ల 10 కంపెనీల శత్రుసేనను పూర్తిగా తుడుచుపెట్టడం గానీ, భారీనష్టం కలుగచేయడంగానీ జరిగిందని పేర్కొన్నది.

ఇదే మాసంలో గెరిల్లాలు 151 శత్రువిమానాలనుధ్వంసం చేయడంగానీ, దెబ్బతీయడం గానీ చేశారు. 150 శత్రు సైనిక వాహనాలను, అదు 155 మిల్లిమీటర్ల ఫిరంగులను ధ్వంసం చేశారు.

ఎకహి మెట్ ప్రాంతంలో గెరిల్లాలు ఘనవిజయం సాధించారు. ఈ ప్రాంతంలో అమెరికా వైమానిక దళానికి చెందిన దాదాపు వేయిమంది సైనికులూ, ఒక బెటాలియన్ సైగాన్ కీలుబొమ్మ సైనికులూ తుడిచిపెట్టారు. 80 శత్రువిమానాలనుధ్వంసం చేయడంగాని, దెబ్బతీయడంగానీ చేశారు. 150 సైనిక వాహనాలను ధ్వంసం చేశారు.

ఉగాండాలో కర్ఫ్యూ తొలగింపు

కంపాలా, నవంబరు 4

ఉగాండాలో బహుమాసాలుగా విధించిన కర్ఫ్యూను అధ్యక్షుడు, మిల్టన్ ఒబోట్ నిన్న తొలగించేశాడు. భద్రత పరిస్థితి మెరుగుపడిన కారణంగా, యీ కర్ఫ్యూ తొలగించామని ఆయన చెప్పాడు.

గత మేలో కర్ఫ్యూవిధించారు. అప్పటి ప్రధానమంత్రి ఒబేటే, ఉగాండా అధ్యక్షుడు సర్ఎడ్వర్డు ముటెసాలను మధ్య ప్రారంభమయిన వ్యక్తిగత, తగాదాలలో అధ్యక్షుడు ముటెసా భవనాన్ని పట్టుకొనవలసిందగా, ఒబేటే ప్రభుత్వ సైన్యాలకు ఆదేశంయిచ్చారు.

పరిస్థితులు మళ్ళీవిషమిస్తేకర్ఫ్యూ విధించడానికి, ప్రభుత్వం వెనుకాడదని పై ప్రకటనలో తెలిపారు.

పాలస్తీనా విముక్తి సంస్థకు చైనా సహాయం

ఆల్జీర్స్, నవంబరు 4

చైనా తన సైనిక శిక్షణా శిబిరాలను పాలస్తీనా విముక్తి సంస్థ ఆధీనంలో వుంచిందని పై సంస్థ అధ్యక్షుడు అహ్మద్ సుకాయిరే నేడిక్కడ ప్రకటించాడు.

ఆయన నేడిక్కడ పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ, చైనా తమ సంస్థకు తేలిక రకపు ఆయుధాలను గూడా పంపుతున్నదని అన్నాడు.

బ్రెజిల్‌లో కమ్యూనిస్టులపై సైనిక విచారణ

రియోడిజెనిరో, నవంబరు 4

నిషేధింపబడిన, బ్రెజిల్ కమ్యూనిస్టుపార్టీ కార్యకలాపాలను పరిశీలించడాని కంటూ ఏర్పాటుచేసిన సైనికవిచారణలో భాగంగా ఒక స్త్రీ తోసహా ఐదుగురువ్యక్తులనువిచారించారని బ్రెజిల్ యుద్ధ మంత్రిత్వ శాఖ నేడు ప్రకటించింది.

అరెస్టయిన వారిలో టాల్టన్ డిక్రాస్త్రి అనేవ్యక్తి గెరిల్లా యుద్ధంలో శిక్షణ పొందాడానికి, తను చైనాకి గూడా వెళ్ళాడని సైనికాధికారులకు చెప్పానని గూడా యీ అధికారులు చెప్పారు.

కాన్పూరులో భారతీయ భాషల బోధన సంస్థను ఆచార్య అగర్‌కిశోర్ ప్రారంభోత్సవం చేశారు.

విద్యార్థి నాయకులను విడుదల చేయాలి

(1 వ పేజీ తరువాయి)

ఫ్యాక్టరీ పాలనను సాగుతున్న ఆందోళనను గురించి వివరించాడు.

ఉస్మా-ఫ్యాక్టరీ ఆందోళనోద్యమ సందర్భంగా అరెస్టయిన విద్యార్థులను విడుదల చేయాలనీ, వారిపై బనాయిస్తున్న కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సమావేశం తీర్మానించింది.

ఆందోళనోద్యమ సందర్భంగా అసువు లర్పించిన వీరులకు జోహార్లర్పిస్తూనూ, వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాప సానుభూతులను తెల్పుతూనూ మరో తీర్మానాన్ని ఆమోదించింది.

ఉస్మా ఫ్యాక్టరీ విషయమై కేంద్ర ప్రభుత్వం నుండి నిర్దిష్టమైన ప్రకటన వెలువడక ముందే, శ్రీ అస్వతరావు దీక్ష విరమించటాన్ని నిశితంగా ఖండిస్తూ సమావేశం మరోతీర్మానాన్ని ఆమోదించింది.

ఉస్మా ఫ్యాక్టరీ స్థానం విషయమై కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రజల అభీష్టాని కనుగుణంగా విస్పష్టమైనప్రకటన చేసే వెలువడే వరకు విద్యార్థి ఆందోళనోద్యమాన్ని కొనసాగించాలని సమావేశం తీర్మానించింది.

విద్యార్థులపై పోలీసులు జరిపిన అహేయిత్యాలను తీవ్రంగా ఖండిస్తూనూ పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరపాలని డిమాండ్ చేస్తూనూసమావేశం తీర్మానించింది.

దక్షిణకొరియాలో అమెరికా బలగాలు

బలాన బలగాలుగా ఒప్పించడానికి అమెరికా విఫలయత్నం

ఐ. రా. స నవంబరు 5

దక్షిణకొరియాలో తిష్టవేసి, వియత్నాం దురాక్రమణ యుద్ధానికి తోడ్పడుతున్న అమెరికా సైనిక బలగాలకూ, దాని ఉపగ్రహదేశాల సైనిక బలగాలకూ, ఐ. రా. స. బలగాలని పుకారు తొడగాలని అమెరికా ప్రయత్నిస్తునే వుంది.

కొరియాయుద్ధం అదిగా గత 16 ఏండ్లుగా అమెరికా దాని ఉపగ్రహ దేశాల సైనిక బలగాలు దక్షిణకొరియాలో తిష్టవేసివున్నాయి.

ఈ బలగాలు ఐ,రా,స, బలగాలేనని అమెరికా యిప్పటికీ బుకాయిస్తున్నప్పటికీ ఈ పద మూడు ఏండ్లలో ఒక్క పర్యాయం కూడా ఈ సైనిక బలగం ఎలాంటి నివేదికను ఐ రా సకు పంపలేదనే విషయం నేడిక్కడ వెల్లడైంది.

అమెరికాప్రతి ధి చెప్పినకథనం ప్రకారం దక్షిణకొరియాలోని అమెరికా సైన్యాధిపతి మూడు పనులను నిర్వర్తిస్తున్నాడని అతడు అమెరికా అధ్యక్షు సైనిక దళం అధిపతిగానూ, కొరియాలో ఐరాసబలగాలప్రధానాధిపతిగానూ, కొరియాలోని అమెరికా సైనిక బలగాల అధిపతిగానూ వ్యవహరిస్తున్నాడని చెప్పబడుతున్నది.

ఈ సైనిక పరిస్థితి విషయమై నేడు అమెరికా ప్రతినిధి ఐ. రా. స. ప్రతినిధి జరిపిన పత్రికా సమావేశంలో దేహభిప్రాయం స్పష్టంగా కనిపిస్తున్నది.

కొరియాలోని సైనిక బలగాలు ఐ రా స బలగాలేనని అమెరికా ప్రతినిధి వాదించగా వాటితో ఐ రా సకు ఏమాత్రమూ సంబంధం లేదని ఐ రా స ప్రతినిధి స్పష్టం చేశాడు.

ఐ రా స అధికార విధిపం పోవెల్ పాత్రికేయులతో మాట్లాడుతూ కొరియాలోని అమెరికా,దాని సహచర దేశాం సైనికబలగాలను ఐ.రా,స. బలగాలుగా చెప్పడం సరికాదన్నాడు.

1950 జూలై 5వ తేదీన భద్రతా సంఘం తీర్మానానుసారం రూపొందించిన ఐ. రా. స. సైనిక బలగాల పేరు ఈ సైనిక బలగాలకు అన్వయించ దన్నాడు.

కాక్‌చొరబాటునార్ల పట్టివేత

షిల్లాంగ్, నవంబరు 6

నవగాంగ్‌జిల్లాలోనికి దొంగతాటుగా ప్రవేశించిన 21 మంది పాకిస్తానీయులను అస్సాం పోలీసులు యిటీవల అరెస్టుచేశారు.

పీపుల్స్ డైలీ సంపాదకులకు ఉద్వాసన

మాస్కో, నవంబరు 4

చైనా కమ్యూనిస్టు పార్టీ అధికార పత్రిక పీపుల్స్ డైలీ సంపాదక నిర్వాహిని తొలగించి వారి స్థానంలో సైనిక పత్రిక సంపాదక నిర్వాహిని నియమించినట్లు టాస్ వార్తా సంస్థ ఈ రోజు ప్రకటించింది.

సైనిక పత్రిక ప్రధాన సంపాదకుడు టాంగ్ షియాంగ్‌టనీను పీపుల్స్ డైలీ ప్రధాన సంపాదకుడుగా నియమించారు.

పీపుల్స్ డైలీని మూసివేయాలని రెడ్ గార్డులు ఇటివలే డిమాండ్ చేశారు.

కేరళ సబ్బుల పరిశ్రమలో గుమాస్తాల సమ్మె

కాలికట్, నవంబరు 5

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కేరళ సబ్బుల పరిశ్రమకు చెందిన 100 మంది గుమాస్తాలు ఈ రోజు నిరవధిక సమ్మె ప్రారంభించారు.

చైనా, ఘనాలలో ఉభయ దేశాల దౌత్యకార్యాలయాల మూత

ఘనానుండి చైనా దౌత్య సిబ్బంది నిష్క్రమణ

అక్రా, నవంబరు 5

ఘనా-చైనా ప్రభుత్వాలు రెండూ తమతమ దేశాలలోని ఆయా దేశాల దౌత్య కార్యాలయాలను మూసివేస్తూ నిర్ణయించుకున్నాయి.

ఘనాలోని చైనా దౌత్య అధికారులు తమ దేశం వెళ్ళిపోవడానికి గాను నేడిక్కడనుండి పారిస్ బయలుదేరి వెళ్లారు.

గత గురువారంనాడు చైనా దౌత్య సిబ్బంది ఘనావదలి వెళ్ళడానికి ప్రయత్నించింది. కానీ పెకింగ్‌లోని ఘనా దౌత్య ప్రతినిధులు స్వదేశం రావడానికి చైనాప్రభుత్వం వీసాలు ఇచ్చే పర్యంతం వీరిని ఘనా ప్రభుత్వం నిలిపివేసింది.

చైనా దౌత్య ఉద్యోగులతో పర్చల అనంతరం, ఘనా ప్రభుత్వం ఒక ప్రకటన చేస్తూ చైనా దౌత్య సిబ్బంది అక్రానుండి, ఘనా దౌత్య సిబ్బంది పెకింగ్‌నుండి ఒకేమారు బయలుదేరడానికి అంగీకారం కుదిరినట్లు తెలిసింది.

చైనాతమప్రభుత్వంతో సహాయనిరాకరణ చేస్తున్నదృష్ట్యా పెకింగ్‌లోని తమ రాయబార కార్యాలయాన్ని మూసివేయాలని ఘనా నిర్ణయించిన అనంతరం ఘనాలోని చైనా రాయబార కార్యాలయాన్ని మూసివేయడానికి చైనా ప్రభుత్వం నిర్ణయించింది.

భూమి వాతావరణ పరిశోధన

సోవియట్ శాస్త్ర వేత్తలచే ఉపగ్రహ ప్రయోగం

మాస్కో, నవంబర్ 5

భూమి వాతావరణం పై పొరల్లో వాతావరణ స్థితి గతులను తెలుసుకొనేటందుకు, మానవ చోదిత ఉపగ్రహాలయాత్రకు అక్కడ అనువుగా వుంటుందో లేదో పరిశోధించే కోసం, సోవియట్ యూనియన్ గత నెలలో ఒక అంతరిక్ష ప్రయోగాలను ప్రయోగించింది.

ఈ వార్తను టాస్ నిన్ననే వెల్లడిచేసింది.

ఈ ప్రయోగశాలకు యాంతర్(అంబర్)! అని నామకరణం చేశారు. దానిలో యింధనంగా అమోన్‌గ్యాస్ వినియోగించారు.

ఈ నూతన ప్రయోగశాలనుండి విలువైన సాంకేతిక సమాచారం లభిస్తున్నదనిగూడా టాస్ నేడు ప్రకటించింది.

నాగా తిరుగుబాటు పార్లమెంటు సమావేశం

కోహిమా సమీపంలో నేడే

కోహిమా, నవంబరు 5

నాగా తిరుగుబాటు సభ్యులు చాలా మంది రేపటినుండి ప్రారంభంకానున్న తమ పార్లమెంటు సమావేశంలో పాల్గొనేటందుకు నిన్న యిక్కడకు సమీపంలోని ఒక గ్రామానికి చేరుకున్నారు.

వీరి సమావేశం రెండు మూడు రోజుల పాటు జరుగుతుంది. తమ ప్రతినిధులు యిటీవల ఢిల్లీలో భారత ప్రభుత్వంతో జరిపిన సంప్రతింపుల గురించి వీరు చర్చించనున్నట్లు తెలియవచ్చింది.

BOOKS & PERIODICALS

"Account Test (Andhra Pradesh) Questions / Answers & Summaries are available for Subordinate Officers Parts: I, II Executive Officers; P.W.D.& Zilla Parishad Tests. Apply
Account Test Institute, MADRAS—8.



ఆచరణలో సోషలిజం

			రు.
1. మధ్య ఆసియాలో సోషలిజం	—తాష్లియేవ్		1-00
2. సోషలిజం, వర్తమానం, భవిష్యత్తు			0-20
3. హిస్సార్ లోయ	—పావెల్ లుక్నిత్స్కీ	74	0-35
4. సోవియట్ సామ్యవాద రిపబ్లిక్కుల సమాఖ్య రాజ్యాంగచట్టం		108	1-50
5. సోవియట్ యూనియన్‌లో అంటు వ్యాధులను అదుపులోనికి తెచ్చుట	—విజ్ఞానోవ్	110	0-55

పోస్టేజి అదనం — ప్రతులకు :

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-2

విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజారు, హైద్రాబాద్

ADMARK

మార్క్సిస్టు లెనినిస్టు మూల సూత్రాలు

	పేజీలు	రు. పై.
1. గతితార్కిక భౌతికవాదం	250	1-50
2. చారిత్రక భౌతికవాదం	194	1-50
3. పెట్టుబడిదారీవిధానపు అర్థశాస్త్రం	194	1-50
4. ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ సిద్ధాంతం, ఎత్తుగడలు	398	1-50
5. సోషలిజం, కమ్యూనిజం	421	1-50

ప్రథమ ముద్రణ అంతర్జాతీయ కమ్యూనిస్టు ప్రగతిశీల, ప్రజాతంత్ర ఉద్యమం ప్రశంసలను పొందగలిగింది. ఇది తమకు ఎంతో సహాయకరంగా వుందని అనేకమంది మార్క్సిస్టు వ్రచారకులు, అధ్యాపకులు ఉద్ఘాటించారు. ఒక సమగ్రమైన శాస్త్రంగా మార్క్సిజం, లెనినిజాన్ని సులభగ్రాహ్యమైనరీతిలో శాస్త్రీయ పద్ధతిలో ఈ గ్రంథాలు వివరిస్తున్నవని వారు మెచ్చుకొన్నారు. "మొదటి ముద్రణ స్వరూప, స్వభావాలతో ఎట్టి మార్పు రానంతా సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమంలోను సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు 22 వ మహాసభ ఆమోదించిన ఇతర డాక్యుమెంట్లలోనూ గల అమూల్యమైన భావాలను పొందుపర్చటం ద్వారా రెండవ ముద్రణ మరింత పరిపుష్ట మొనర్చబడింది. మొదటి ముద్రణపై పత్రికలు ప్రకటించిన సమీక్షలలోను, పాఠకులు లేఖలలో వెలిబుచ్చిన సూచనలను దృష్టిలో ఉంచుకొని రెండవముద్రణ రూపొందించబడింది.

పోస్టేజి అదనం — ప్రతులకు :

విశాలాంధ్ర ప్రచురణాలయం. విజయవాడ-2

విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజార్, హైద్రాబాద్

ADMARK

దక్షిణాఫ్రికాతో వర్తకం బంద్ చేయండి

ఆఫ్రికా ఐక్యతాసంస్థ సభను ప్రారంభిస్తూ ప్రపంచ దేశాలకు హెయిలీసెలాసీ విజ్ఞప్తి

అడిస్‌అబాబా, నవంబరు 6

దక్షిణాఫ్రికా తాను అనుస